

ఎంత గొప్పగా జీవించావో నీ చేతులు చెప్పాలి..
ఎంత గొప్పగా మరణించావో ఇతరులు చెప్పాలి

- మహాత్మా గాంధీజీ

REGD NO : APTEL 16144

# జనస్వరం

పవర్

అక్షరమే ఆయుధం

www.janaswaram.com

## పాఠకులకు విజ్ఞప్తి

జనస్వరం న్యూస్ తెలుగు వారపత్రిక ద్వారా తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి.

మా మెయిల్ ఐడీ : janaswaramnews@gmail.com
మొబైల్ నెంబర్ : 9642067900

సంపుటి : 1 | సంచిక : 155 | ఎడిటర్ : నరేష్ సాకే | వార సంచిక : (16-07-2023) | పేజీలు : 11

# జగన్... ప్రతి పైసాకు లెక్క చెప్పు!

- ప్రజలకు తెలియకుండా చేసిన రూ.1.18 లక్షల కోట్ల అప్పుతో ఏం చేశావ్?
- కాగ్ సంధించిన 25 ప్రశ్నలకు బదులేది..?
- ప్రజల కోసం ప్రశ్నిస్తుంటే నన్ను తిట్టడమే నీ రాజనీతి
- ముఖ్యమంత్రి పదవికి జగన్ అనర్హుడు.
- పరదాల మాటున బయటకు వచ్చే మహారాణిలా ముఖ్యమంత్రి
- వాలంటీర్ల ద్వారా ప్రతి ఇంటి సమాచారం ప్రభుత్వానికి చేరుతోంది.
- ఆడపిల్లలు, ఒంటరి మహిళల సమాచారం సేకరిస్తున్నారు.
- కీలక సమాచారం బయటకు వెళ్లడం వల్లనే మహిళల అక్రమ రవాణా - మహిళల అదృశ్యం, అక్రమ రవాణా వెనుక వైసీపీ నేతలు
- ఆఖరికి చెత్తపై పన్ను వేసే జగన్ కీ దోపిడీ దొంగకీ తేడా లేదు
- జగన్... ఓ చెత్త ముఖ్యమంత్రి
- బుగ్గలు నిమిరి, ముద్దులు పెట్టే వారిని నమ్మి మోసపోవద్దు
- వారాహి విజయయాత్ర ఏలూరు బహిరంగ సభలో జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్

**ఏలూరు, (జనస్వరం) :** 'జగన్ ఎక్కడి నుంచో ఊడి పడ లేదు.. మన కంటే ఎక్కువా కాదు. ప్రజల్లో ఒకడు. మనం స్వేదం చిందించి కట్టిన పన్నులకు ధర్మకర్తగా ఉండాలని మాత్రమే ఆయనను నమ్మి బాధ్యతలు అప్పగించాం. దానిని జగన్ నిలబెట్టుకోలేకపోయారు' అని జనసేన పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ప్రజలంతా జగన్ బానిసలు కాదు.. ఆయన నియంత పాలనలో ప్రజలంతా చెప్పినట్లు వినే పాలేర్లు కాదని చెప్పారు. రాష్ట్ర బడ్జెట్ రూ.10 లక్షల కోట్లకు జవాబుదారీగా వ్యవహరించాల్సిన జగన్ ఆ బాధ్యతను విస్మరించారన్నారు. ప్రజలకు తెలియకుండానే రూ. 1.18 లక్షల కోట్ల అప్పు చేసి, దానికి కనీసం లెక్కలు కూడా సరిగా చెప్పని జగన్ ముఖ్యమంత్రి పదవికి పూర్తిగా అనర్హుడన్నారు. ఆయనకు పాలించే అర్హత లేదు.. ఇప్పటి వరకు ముఖ్యమంత్రి హోదాకు నేను ఎల్లపుడూ పూర్తి గౌరవం ఇచ్చేవాడిని, ఆ స్థానానికి ఉన్న విలువ అలాంటిదని తెలిపారు. జగన్ మీద ఎన్ని విమర్శలు చేసినా, ఆయనను 'గారు' అని సంబోధించేవాడిననీ.. అయితే దిగజారి మాట్లాడటం చూస్తే ఆయన తీరు మీద అసహ్యం కలిగిందన్నారు. జగన్ పాలనలో వ్యవస్థల విచ్ఛిన్నం, చట్టాల ఛిన్నాభిన్నం అవుతున్న తీరు చూశాక ఇక నుంచి జగన్ అని ఏకవచనంతోనే సంబోధిస్తానని ప్రకటించారు. నువ్వు అని పిలిస్తూ మాట్లాడతానని జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. వారాహి విజయయాత్ర రెండో దశ బహిరంగసభ ఆదివారం ఏలూరు నగరంలో జరిగింది. ఈ సభలో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "హలో ఏపీ బైబై వైసీపీ నినాదం అన్నది కేవలం సరదాగా ఇచ్చిన నినాదం కాదు. దాని వెనుక ఎంతో సంఘర్షణ, మదనం దాగున్నాయి. ఈ వైసీపీ ప్రభుత్వం 2024లో ఇంటికి వెళ్లకపోతే జరిగే వినాశనం అంతా ఇంతా కాదు. అందుకే



ఎంతో ఆలోచించిన తర్వాతనే ఆ నినాదాన్ని నేను ఇచ్చాను, దేశంలోని అన్ని రాష్ట్రాల బడ్జెట్, వాటి ఖర్చులు, కేటాయింపులు, జమలు, ఇతరత్ర వ్యవహారాలను కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) ఎప్పటికప్పుడు మదింపు చేస్తుంది. ప్రతి ఏటా వీరు ఆయా రాష్ట్రాల తాలుకా లెక్కలను పూర్తిస్థాయిలో పరిశీలించిన తర్వాత, వారి అభిప్రాయాలను, లోపాలను తెలుపుతారు. 2021- 22. ఆర్థిక సంవత్సరానికి కాగ్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ లెక్కలను చూసి 25 లోపాలను ఎత్తి చూపింది. వైసీపీ ప్రభుత్వంలో జరుగుతున్న లెక్కల గారడీను, ప్రజలకు తెలియకుండా చేసిన అప్పుల కుప్పలను, సంక్షేమ పథకాలకు మళ్లించిన గారడీ బాగోతాలను కూడా బయటపెట్టింది. వీటిని చూస్తే ప్రజాధనం అంటే వైసీపీకి ఎంత లోకువ అనేది అర్థం అవుతుంది. వైసీపీ నాయకుడు రాష్ట్రాన్ని ఎంత అధోగతి పట్టిస్తున్నాడో సహేతుకంగా తెలుస్తుంది.

**ఈ లెక్కలకు జవాబు చెప్పు జగన్**

చరిత్రను సమతూకంగా అంచనా వేస్తే భవిష్యత్తు మీద స్పష్టత వస్తుందంటారు. ప్రజాస్వామ్యంలో ప్రజా పహారా లేకపోతే దుర్మార్గుల దాష్టీకాలు మొదలవుతాయంటారు. కాగ్ చెప్పిన లెక్కల ప్రకారం రూ.1.18 లక్షల కోట్లను వైసీపీ ప్రభుత్వం ఆఫ్ బడ్జెట్ బారోయింగ్స్ లో చూపించలేదు. అంటే బడ్జెట్ లో సుమారు 10 శాతం సొమ్మును ప్రజలకు తెలియకుండానే వివిధ రకాలుగా ప్రభుత్వం అప్పు చేసింది. అంటే ఇంటికి పెద్దగా ఉన్న వ్యక్తి ఇంట్లోని వారికి కనీసం సమాచారం ఇవ్వకుండానే ఆ ఇంటిపై భారీగా అప్పులు చేస్తే ఎంత తప్పో ఇది అంతే. పోని అప్పులు తీసుకొచ్చిన సొమ్ము ఎక్కడ ఖర్చు పెట్టావు.. ఎంత ఖర్చు పెట్టావు అని అడిగినా దానికి సమాధానం లేదు. ఆ తీసుకున్న అప్పును ఏం చేశావ్ జగన్..? లెక్క చెప్పు.

**కల్లబొల్లి సంస్థలతో అప్పులు ఎందుకు..?.**

జగన్ విను.. నీవు చేసిన ఘనకార్యాలు విను. కల్లబొల్లి సంస్థలను పెట్టి అప్పుల కోసం రాష్ట్రాన్ని దివాళా తీయించేలా చేశావు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ పేరుతో రూ.22,504 కోట్లు వైసీపీ ప్రభుత్వం అప్పు తీసుకుంది. ఈ డబ్బును దేనికోసం ఖర్చు చేశారో లెక్కలేదు. ఉపాధి, ఉద్యోగం, మానవ వనరుల అభివృద్ధి, ఇతర అంశాలకు వాడాల్సిన ఈ నిధులు ఎటు వెళ్లాయి..? ఎవరికి ప్రయోజనం అందింది..? లెక్క చెప్పాలి. రోడ్డు డవలప్మెంట్ కార్పొరేషన్ పేరుతో రూ.4,754 కోట్లు వైసీపీ ప్రభుత్వం అప్పు తెచ్చింది. గుంతల రోడ్లు, నడుములు విరిగిపోయే తీరుతో ఉన్న రోడ్ల అభివృద్ధికి ఈ నిధులు ఎంత ఖర్చు చేశారో చెప్పాలి. విచ్చలవిడిగా కార్పొరేషన్ల పేరుతో తెచ్చిన అప్పుల సొమ్ము ఏమయింది..? ఎవరికి అందిందో వైసీపీ ప్రభుత్వం బహిరంగంగా చెప్పాలి.

**సర్దుబాటు అంటే సర్వం మింగేయడమా..?**

కాగ్ చెప్పిన మరో ఆసక్తికరమైన విషయం ఏమిటంటే వైసీపీ ప్రభుత్వం

వివరాలు 4 లో ...

# మాటకు కట్టుబడి ఉండే పార్టీ జనసేన

- జనసేన రాజకీయ ప్రస్థానంలో అన్ని వర్గాలను కలుపుకొని వెళ్తాం
- తూర్పు కాపుల సమస్యలు పరిష్కరించే దిశగా ప్రయత్నిస్తాం.
- పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ సమక్షంలో జనసేన పార్టీలో చేరిన తూర్పు కాపు యువత




"వాలంటీర్లపై ద్వేషం లేదు, ఆ వ్యవస్థ పనితీరుపైనే అనుమానాలు"-శ్రీ పవన్ కళ్యాణ్

**మంగళగిరి, (జనస్వరం) :** తూర్పు కాపులకు రాజకీయ సాధికారిత అవసరం. కొంతమంది స్వార్థ రాజకీయాలకు ఆ వర్గం ఇబ్బందుల పాలవుతూ, సంక్షేమ ఫలాలకు దూరం అవుతుంది. ఇప్పటి వరకు ఓటు బ్యాంకు రాజకీయాలకు మాత్రమే ఉపయోగించుకొని కొందరు లాభపడ్డారు తప్ప సామాజికవర్గానికి చేసిన మేలు ఏమీ లేదని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. తూర్పు కాపులు ఒక్క ఉత్తరాంధ్ర జిల్లాలకే పరిమితం కాలేదని, రాష్ట్రవ్యాప్తంగా విస్తరించి ఉన్నారని అన్నారు. శుక్రవారం తణుకు నియోజకవర్గ తూర్పుకాపు సంఘ నాయకులు ఆధ్వర్యంలో ఇతర పార్టీల నుంచి భారీగా తూర్పుకాపు యువత మనోహర్ సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. వారందరికీ పార్టీ కండువాలు కప్పి మనోహర్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. జనసేన పార్టీ సిద్ధాంతాలు ఉన్నతమైన, వాటిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు. ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ "తూర్పు కాపులు అంటే కష్టించే వ్యక్తులు. ఎక్కడో ఉత్తరాంధ్ర నుంచి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు వలసలు వెళ్లి అక్కడ ఉన్న సామాజిక వర్గాలతో కలసిమెలసి జీవించే మనస్తత్వం ఉన్నవారు. తూర్పుకాపు సంక్షేమ సంఘం నుంచి పిసిని చంద్రశేఖర్ పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌ని, నన్ను కలిసినప్పుడు మీ సమస్యలు ఏంటి? ఇంతవరకు నాయకులు ఎందుకు పరిష్కరించలేకపోయారని అడిగి తెలుసుకున్నాం. దీనిపై మూడు నెలలు పాటు తూర్పు కాపుల సమస్యలపై అధ్యయనం చేశాం. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న తూర్పు కాపులను సమాయత్తం చేసి ఒక వేదికపైగా తీసుకురావాలని పవన్ కళ్యాణ్



చేస్తున్న ప్రయత్నాన్ని మనమంతా అభినందించాలి. తూర్పు కాపుల్లో రాజకీయ వెనుకబాటుతనం ఉంది. రాజకీయ ప్రస్థానంలో అందర్నీ కలుపుకొని ముందుకు వెళతాం. ఇతర పార్టీ నాయకుల్లా మాట ఇచ్చి మిమ్మల్ని మోసగించే వ్యక్తులం కాదు, మాట ఇచ్చామంటే దానికి కట్టుబడి పనిచేస్తాం. ఎలక్షన్ కోసమో, రాజకీయ లబ్ధి కోసమో జనసేన పార్టీ ఎప్పుడు మాట ఇవ్వదు. సమాజానికి, రాష్ట్రానికి ఉపయోగపడుతుంది అని నమ్మితేనే మాట ఇస్తాం. తూర్పు కాపులకు భవిష్యత్తులో ఏ సమస్య వచ్చినా జనసేన పార్టీ అండగా ఉంటుంది. తూర్పు కాపులు ఓబీసీ సర్టిఫికేట్ల కోసం ఇబ్బందులు పడుతున్నారని తెలిసింది. మన ప్రభుత్వం రాగానే దానిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటాం" అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు కొటికలపూడి గోవిందరావు, నియోజకవర్గ ఇంఛార్జ్ విడివాడ రామచంద్రరావు, పార్టీ నేతలు చనమల్ల చంద్రశేఖర్, నవీన్ కుమార్ పాల్గొన్నారు.

# ప్రగతి కల్ల... సంక్షేమం డొల్ల

- బడ్జెట్‌లో ఘనంగా కేటాయింపులు
- అరకొర ఖర్చుతో కాలక్షేపం
- అణగారిపోతున్న సంక్షేమం
- ప్రాధమ్యాలు పట్టని ప్రభుత్వం
- నాలుగేళ్లుగా వైసీపీ తీరిదే

అరచేతిలో తేనె చూపించి మోచేతులు నాకమంటే ఎలా ఉంటుంది? సరిగ్గా అలాగే ఉంది వైసీపీ ప్రభుత్వం తీరు. నాలుగేళ్లుగా బడ్జెట్‌లో కేటాయింపులు చూస్తే ఘనంగానే ఉంటాయి. వాటిపై ప్రభుత్వ ప్రచారం అంతకంటే ఘనంగా ఉంటుంది. ముఖ్యమంత్రి, మంత్రుల దగ్గర నుంచి స్థానిక నాయకుల వరకు ప్రజల సంక్షేమం కోసం జగన్ ప్రభుత్వం ఎంత శ్రద్ధ చూపిస్తోందో బడ్జెట్‌లో ప్రతిపాదించిన భారీ కేటాయింపులను ఉటంకిస్తూ ఊదరగొడతారు. తీరా ఏడాది చివర్లో వాస్తవంగా ఎన్నినిధులు ఖర్చు చేశారోనని పరిశీలిస్తే, అప్పుడు తేలుతుంది అసలు వ్యవహారం. చాలా రంగాల కేటాయింపులలో సగానికన్నా తక్కువగానే నిధుల ఖర్చు కనిపిస్తుంది. అంటే ఆ మేరకు ఆయా శాఖల పరిధిలో అనుకున్న సంక్షేమమేదీ జరగలేదని బోధపడుతుంది. నాలుగేళ్ళుగా ఇదే తంతు.

వైసీపీ ప్రభుత్వం నాలుగేళ్లుగా ఏటా ఘనంగా సమర్పిస్తున్న బడ్జెట్ లను పరిశీలించి చూసినప్పుడు ప్రజా ప్రయోజనాలను ప్రభావితం చేసే 12 శాఖలకు కేటాయించిన నిధులలో సగం కూడా ఖర్చు చేయలేదనే విషయం తేటతెల్లమవుతోంది. ఉదాహరణకు సంక్షేమ రంగం విషయంలో కేటాయించిన నిధులను చూస్తే వీటిలో కేవలం 38.74 శాతమే ఖర్చు చేసిందంటే వైసీపీ చిత్తశుద్ధి ఎలాంటిదో వేరే చెప్పక్కరలేదు. ఇక గృహనిర్మాణ రంగం అయితే పరిస్థితి మరీ ఘోరమే. ఎందుకంటే ఈ రంగానికి కేటాయించిన నిధుల్లో కేవలం 24 శాతమే ఖర్చు చేశారు. వేలాది కోట్లను కేటాయించి ప్రచారం చేసుకోవడం తప్ప, వాస్తవంగా ఒరుగుతున్నది నామమాత్రమేననే విషయం ఇట్టే అర్థమవుతుంది.

**నాలుగేళ్ల నిర్వాకం...**

జగన్ ప్రభుత్వం బడ్జెట్ల తతంగాన్ని లోతుగా విశ్లేషించినప్పుడు 2019-20 నుంచి 2022-23 వరకు 16 ప్రధాన రంగాలకు సంబంధించిన ప్రతిపాదనలకు, వాస్తవం వ్యయాలకు ఎక్కడా పొంతన కనిపించదు. వీటిలో 12 రంగాలకైతే చేసిన ప్రతిపాదనల్లో సగం కూడా ఖర్చుపెట్టలేదు. పేదలకు ఉపయోగపడే గృహ నిర్మాణంలో కేవలం నాలుగో వంతు మాత్రమే ఖర్చు చేశారు. అలాగే రైతులకు, రాష్ట్ర ఆర్థిక వికాసానికి తోడ్పడే సాగునీటి పారుదల రంగానికి సంబంధించి కేవలం 31 శాతమే వ్యయం చేశారు. ఇక పింఛన్లు, స్కాలర్‌షిప్పులు, సామాజిక భద్రత, కార్పొరేషన్ల ద్వారా అందించే సాయం, కార్మిక, ఉద్యోగ సంక్షేమాలకు సంబంధించి కేవలం 39.32 శాతమే విదిల్చారు. వ్యవసాయం, అనుబంధ రంగాలకు మొత్తం రూ75,486 కోట్లు కేటాయించి, తమది రైతు ప్రభుత్వమంటూ గప్పాలు కొట్టుకోవడం నాలుగేళ్లుగా చూస్తూనే ఉన్నాం. అయితే వాస్తవంగా ఈ రంగాల్లో ఖర్చు చేసినదెంతో తరచి చూసినప్పుడు కేవలం రూ. 30,486 కోట్లు మాత్రమే. పల్లెల అభివృద్ధికి దోహదపడే గ్రామీణాభివృద్ధి శాఖలో కూడా ఇదే తంతు. ఆర్భాటంగా రూ. 95,304 కోట్లు కేటాయించినా, ఇందులో రూ.40,062 కోట్ల నిధులు మాత్రమే ఖర్చు చేశారు. ఇది కేవలం 42.04 శాతమే. ఈ అరకొర వ్యయంతో గ్రామసీమలు ఎలా ప్రగతి సాధిస్తాయనేది ప్రశ్నార్థకమే. అందుకనే పల్లెటూళ్లు అనేక సమస్యలతో సతమతమవుతున్నాయని వేరే చెప్పక్కరలేదు. అలాగే సంక్షేమ శాఖలకు సంబంధించి రూ. 1,80,864 కోట్లు కేటాయించి, రూ. 70,072 కోట్లు మాత్రమే విదిలించింది.

ఇలా చెప్పుకుంటూ పోతే ప్రజలకు ప్రయోజనం కల్పించేవి, మౌలిక వసతుల అభివృద్ధికి దోహదపడేవి అయిన ఏ రంగాన్ని తీసుకున్నా కేటాయింపుల్లో సగం కన్నా తక్కువ నిధులనే ఖర్చు చేస్తున్న వాస్తవం వెక్కిరిస్తుంది.

- తాగునీటి సరఫరా, పారిశుధ్య రంగాలకు కేటాయించిన నిధులలో 43.12 శాతమే ఖర్చు చేశారు. అందుకనే రాష్ట్రంలోని గ్రామాలలో పారిశుధ్యం కునారిల్లుతోంది. తాగునీటి సమస్యలు కూడా వేధిస్తున్నాయి.
- సామాజిక భద్రత, సంక్షేమ రంగాల కేసి దృష్టి సారిస్తే కేవలం 46.41 శాతం నిధులే ఖర్చు చేశారు.
- పరిశ్రమలు, ఖనిజాల విషయానికి వస్తే కేవలం 38.81 శాతం నిధులే ఖర్చయ్యాయి. రాష్ట్రానికి కొత్త పరిశ్రమలు రాకపోవడానికి, ఉన్నవి తరలి పోతుండడానికి ఇదే కారణమని వేరే చెప్పక్కరలేదు. మౌలిక వసతులు కల్పించకుండా ఎంత పెద్ద కంపెనీలతో ఎన్ని ఒప్పందాలు చేసుకున్నా అవి రావడానికి ఎందుకు ఉత్సాహం చూపిస్తాయి? ఈ అరకొర కేటాయింపులే పరోక్షంగా చదువుకున్న యువత ఉపాధిపై కూడా ప్రభావం చూపిస్తోంది.
- రవాణా రంగానికి నాలుగేళ్లలో ఏకంగా రూ. 42, 555.62 కోట్లు కేటాయించారు. మరి ఖర్చు చేసిందెంతో తెలుసా? కేవలం రూ. 19, 721.61 కోట్లే. ఇది 46.34 శాతమే. ఇక రవాణా సదుపాయాలు మెరగవ్వాలంటే ఎలా అవుతాయి?
- గోదావరి, కృష్ణా లాంటి నదులు, ఉపనదులు ప్రవహిస్తున్న రాష్ట్రంలో సాగునీటి పారుదల రంగానికి ఉన్న ప్రాముఖ్యత వేరే చెప్పక్కరలేదు. అలాగే వరద నివారణ కూడా అత్యంత కీలకమైనది. ఈ రంగాలకు సంబంధించి నాలుగేళ్లలో రూ. 61,573.02 కోట్లు కేటాయించారు. కానీ ఇందులో రూ.19,199.31 కోట్లు, అంటే 31.18 శాతం నిధులే వాస్తవంగా ఖర్చు చేశారు. పూర్తి నిధులు వెచ్చించి ఉంటే రాష్ట్రంలో సాగునీటి పారుదల మెరుగయ్యేది. అలాగే తీర ప్రాంతాల ప్రజల వరద సమస్యలు కూడా తీరేవి.
- కార్మికులు, ఉద్యోగుల పట్ల కూడా జగన్ ప్రభుత్వానిది కపట ప్రేమేనని బడ్జెట్లే చెబుతున్నాయి. వీరి సంక్షేమానికి నాలుగేళ్ల బడ్జెట్లలో రూ.4,830.4 కోట్లు కేటాయించి కల్లబొల్లి ప్రచారాలెన్నో చేశారు. కానీ వాస్తవానికి వీటిలో రూ.1608.14 కోట్లే వెచ్చించారు. ఇది కేవలం 33.29 శాతమే.

## ఎడిటోరియల్

- గ్రామాభివృద్ధే కాదు, పట్టణాల అభివృద్ధిపై కూడా వైసీపీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు. ఈ రంగానికి నాలుగేళ్లుగా రూ. 38,642.28 కోట్లు కేటాయించగా, రూ. 17,099.23 కోట్లు అంటే 44.25 శాతమే ఖర్చు చేశారు.
- ఇక ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన వైద్య రంగం ప్రాధాన్యత ఎంతో ప్రత్యేకంగా చెప్పవలసిన పని లేదు. కానీ వైసీపీ ప్రభుత్వం ఈ రంగానికి కేటాయించిన నిధుల్లో కేవలం 56.74 శాతం నిధులే వెచ్చించింది. నాలుగేళ్లలో కేటాయించింది రూ. 53,621.75 కోట్లు కాగా, ఖర్చు చేసింది రూ.30,422.52 కోట్లే. ఈ లెక్కన వైద్య సదుపాయాలు ఎలా మెరుగవుతాయనేది సమాధానం దొరకని ప్రశ్నే.

ఇలా ఏ రంగాన్ని తీసుకున్నా భారీ కేటాయింపులు, అరకొర ఖర్చులతో జగన్ ప్రభుత్వం కాలక్షేపం చేస్తోంది. ప్రతిసారీ బడ్జెట్ ప్రవేశపెట్టినప్పుడు పెద్ద పెద్ద అంకెలు చూపిస్తూ ప్రచారం చేసుకోవడం, ఆయా నిధులను ఖర్చు చేయాల్సి వచ్చేసరికి కొర్రీలతో అరకొరగా విదిల్చడం జగన్ ప్రభుత్వానికి అలవాటైపోయింది.

**Source : JANASENA ASTHRA APP**



# సమస్యల పరిష్కారానికి చొరవ చూపని మున్సిపల్ అధికారులు



**మదనపల్లి (జనస్వరం) :** దశాబ్దం ముందు మదనపల్లె చూట్టూ ఏర్పడిన కాలనీలకు పేర్లు పెట్టారు కానీ అక్కడి జనం పడుతున్న కష్టాలను పట్టించుకోకుండా మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని జనసేన పార్టీ రాయల దక్షిణ కోస్తా సంయుక్త పార్లమెంటరీ సమన్వయ కర్త మైఫోర్స్ మహేష్ ఆరోపించారు. సోమవారం జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి మున్సిపల్ ఛైయిర్ పర్సన్ మనూజ దృష్టికి తీసుకువచ్చారు. వారం లోగా సమస్య పరిష్కారానికి చోరవ చూపకపోతే కాలనీ వాసులతో కలిసి వచ్చే సోమవారం నుండి మున్సిపల్ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్ష చేపడుతామని ప్రకటించారు. మదనపల్లె మున్సిపాలిటీ పరిధిలోని చంద్ర కాలనీ, అనపగుట్ట, మంజునాధ కాలనీ, బి.కె.పల్లిలో ఇంటికి మంచినీటి సౌకర్యం, రోడ్లు, మురికి నీటి కాలువలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మైఫోర్స్ మహేష్ ఆధ్వర్యంలో చేపట్టిన జనం కోసం జనసేన కార్యక్రమంలో ప్రత్యక్షంగా చూసిన సమస్యలను ఆయా కాలనీ వాసులతో కలిసి నెల రోజుల క్రితం పిర్యాదు చేయడం జరిగింది. బి.కె.పల్లిలో మురికినీటి కాలువలు ఏర్పాటు చేయాలని, ఇంటింటికి మంచినీరు సరఫరా చేయాలని, వీధులలో సిమెంటు రోడ్లు నిర్మాణం పూర్తి చేయాలని ప్రజల పక్షాన ఇప్పటికే పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకు వచ్చారు. పేరుకు మాత్రమే ప్రజా ప్రతినిధులు వున్నారని ప్రజా సమస్యలు పరిష్కారానికి మాత్రం చోరవ చూపడం లేదని ఆరోపించారు. బి.కె. పల్లిలో పాలకుల వైఫల్యం కన్నులకు కట్టినట్లు కనిపిస్తోందన్నారు. ప్రజల కనీస సౌకర్యాలు కల్పించడంలో వైఫల్యం చెందిన పాలకుల కళ్ళు తెరిపించడానికి వచ్చే సోమవారం నుండి మున్సిపాలిటీ ఎదుట రీలే నిరాహార దీక్షలు చేపడుతామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ వీర మహిళలు శోభ, సునీత జనసేన పార్టీ నాయకులు శ్రీనాథ్, నరేష్, నాగేంద్ర, సోను, హర్ష తదితరాలు పాల్గొన్నారు.

## యడమ రాజేష్ ఆధ్వర్యంలో
## జనంలోకి జనసేన



**తెలంగాణ (జనస్వరం) :** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలను సిద్ధాంతాలను ప్రజల ముందుకు తీసుకొచ్చే విధంగా జనసేన పార్టీ పటాన్ చెరువు ఇంచార్జ్ యడమ రాజేష్ నాయకత్వంలో జనంలోకి జనసేన కార్యక్రమం నిర్వహించారు. పటాన్ చెరువు నియోజకవర్గంలోని బీరంగూడ కమాన్ నుండి కృష్ణారెడ్డిపేట వరకు పాదయాత్ర కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జ్ రాజేష్ మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలను సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ అవినీతి రాజకీయా నాయకులను గద్దె దించే ప్రక్రియలో జనసేన ప్రజలకు అండగా ఉంటుందని భ్రష్టు పట్టిన రాజకీయాలను ప్రక్షాళన చేస్తూ నూతన రాజకీయ వ్యవస్థను స్థాపించి ప్రజలకు సేవ చేయడంలో జనసేన పార్టీ ముందుంటుంది అని తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని కార్యక్రమాలతో ప్రజలకు చేరువలో జనసేన ఉంటుందని ప్రజల గుండెల్లో పవన్ కళ్యాణ్ ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు జనసైనికులు వీర మహిళలు, మెగా అభిమానులు భారీగా పాల్గొన్నారు.

## ఆరోగ్య ఉపకేంద్రానికి కుర్చీలు అందజేత

**కూకట్ పల్లి (జనస్వరం) :** కెపిహెచ్బి కాలనీ 114 డివిజన్ ఉన్న ఆరోగ్య ఉపకేంద్రంక నిర్వాహకురాలు రమాదేవికి కూకట్పల్లి జనసేన పార్టీ నాయకులు తుమ్మల మోహన్ కుమార్ 10 కుర్చీలను ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా తుమ్మల మోహన్ కుమార్ మాట్లాడుతూ ఆరోగ్య ఉప కేంద్రానికి సుమారుగా ప్రతిరోజు 30 నుంచి వస్తుంటారని, బుధవారం చిన్నపిల్లలకు టీకాలు వేయించుకుంటకి సుమారుగా 100 నుంచి 150 వరకు వస్తుంటారన్నారు. వారూ కూర్చోవడానికి ఈ ఆరోగ్య కేంద్రంలో కుర్చీలు లేక చాలా ఇబ్బంది పడుతున్న దృశ్యాన్ని చూసి చాలించి మానవత్వంతో ఈ 10 కుర్చీలను అందజేశారు.



## యువతకు విద్యతో పాటు క్రీడలు కూడా అవసరమే..

### జనసేన పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇంచార్జి ఉయ్యాల ప్రవీణ్



**సూళ్లూరుపేట, (జనస్వరం) :** సత్యవేడు నియోజకవర్గం జనసైనికుల ఆహ్వానం మేరకు జనసేన పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇంచార్జి ఉయ్యాల ప్రవీణ్ సంతవేలూరు గ్రామం క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి హాజరై టాస్ వేసి మొదటి మ్యాచ్ ని ప్రారంభించారు. అనంతరం తమను ఆహ్వానించిన సత్యవేడు నియోజకవర్గ జనసైనికులకి నాయకులకి దన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత పక్క దోవ పట్టకుండా విద్య ఎంత ముఖ్యమో క్రీడలు కూడా అంతే ముఖ్యమేనన్నారు. పవన్ కళ్యాణ్ ప్రభుత్వంలో క్రీడలకు ప్రోత్సాహం కల్పించడమే కాక గ్రామ స్థాయిలో ఉన్న క్రీడాకారులకు అన్ని వసతులు కల్పించి, కోచ్ లను నియమించి వారిని మెరుగు పరిచి అంతర్జాతీయ క్రీడాకారులుగా తీర్చి దిద్దే విధంగా కృషిచేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట నియోజకవర్గం నుండి జనసేన నాయకులు ఆవల రమణ, వల్లూరు కిరణ్, శ్రీహరికోట జగదీశ్, వల్లూరు రాజా, కోటి, బొల్లకాయల కిరణ్, కుంపటి శ్రీనివాస్, బచ్చు బాల సుబ్రమణ్యం, కళ్యాణ్, అఫ్రిడ్ తదితరులు పాల్గొన్నారు. సత్యవేడు నియోజకవర్గం వరదాయపాలెం మండల్ ప్రెసిడెంట్ అంబటి చిరంజీవి పాల్గొన్నారు. ఈ క్రికెట్ టోర్నమెంట్ని నిర్వహిస్తున్న సత్యవేడు నియోజకవర్గం జనసైనికులు పవన్, గౌతమ్, కుమార్, శ్రవణ్, పవన్ కళ్యాణ్ ప్లేయర్స్ అందరిని సూళ్లూరుపేట నియోజకవర్గం జనసేన పార్టీ తరపున అభినందించారు.

## వాసగిరి మణికంఠ ఆధ్వర్యంలో "జనంలోకి జనసేన"



**గుంతకల్ (జనస్వరం) :** గుత్తి మండలం, చెర్లోపల్లి గ్రామం అనంతపురం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి వాసగిరి మణికంఠ, గుత్తి పట్టణ అధ్యక్షుడు పాటిల్ సురేష్, సీనియర్ నాయకుడు బోయగడ్డ బ్రహ్మయ్య సమక్షంలో పార్టీలోకి పెద్ద ఎత్తున యువకులు, పెద్దలు చేరారు. జనసేన పార్టీలోకి చేరిన గ్రామస్తులు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ అద్భుతమైన పోరాట స్ఫూర్తిని చూసి ఆంధ్రప్రదేశ్ బాగుపడాలంటే నిస్వార్ధ నాయకుడు పవన్ కళ్యాణ్ సీఎం అవ్వాలని ఉద్దేశంతో జనసేన పార్టీలో చేరడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా యువకులకు, పెద్దలకు అనంతపురం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి వాసగిరి మణికంఠ పార్టీ కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. తర్వాత ఆ గ్రామంలోని పలు సమస్యలను పరిశీలించి, రాబోయే రోజుల్లో గ్రామ సమస్యల పరిష్కారానికి జనసేన పార్టీ కృషి చేస్తుందని గ్రామస్తులకు భరోసానిస్తూ గ్రామంలోని ప్రతి ఇంటి ఇంటికి తిరిగి జనసేన పార్టీని ఆదరించి, ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ ఓడిపోయిందే కానీ, ఎక్కడ ఆగిపోలేదని. 25 కేజీల బియ్యం కోసం కాదు 25 సంవత్సరాల బావి భవిష్యత్తు కోసం పవన్ కళ్యాణ్ పార్టీ స్థాపించారన్నారు. నిత్యం పేద ప్రజల తరఫున పవన్ కళ్యాణ్ పోరాటం చేస్తూ దేశ చరిత్రలోనే ఎవరూ చేయని విధంగా అన్నం పెట్టే రైతన్న కుటుంబాలకి అండగా ఉండాలని ఉద్దేశంతో ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతు కుటుంబాలకు తన సొంత డబ్బును వెచ్చించి 30 కోట్ల రూపాయలు, 3000 వేల కౌలు రైతు కుటుంబాలకు "కౌలు రైతు భరోసా యాత్ర" ద్వారా ఒక్కొక్క కుటుంబానికి 1లక్ష రూపాయలు అందిస్తూ అందరికీ ఆదర్శప్రాయంగా నిలిచారన్నారు. ముఖ్యంగా క్రియాశీలక సభ్యత్వం తీసుకున్న కార్యకర్తల భద్రతా – భవితవ్యం కోసం 5 లక్షల రూపాయల ప్రమాద బీమా 50వేల రూపాయలు మెడికల్ ఇన్సూరెన్స్ చేయించి కార్యకర్తల పట్ల తనకున్న గొప్ప మనసును చాటుకున్నాడు. గుంతకల్ నియోజకవర్గంలో జనసేన పార్టీ బలపడుతుంది అన్నదానికి పార్టీకి చెర్లోపల్లిలో వచ్చిన ఆదరణ నిదర్శనమని, అందరూ ఏకతాటిపై నడిచి జనసేన పార్టీ బలోపేతానికి కృషిచేసి గుంతకల్ నియోజకవర్గంలో రాబోవు ఎన్నికల్లో జనసేన జెండా ఎగురవేసే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిందిగా పవన్ కళ్యాణ్ను సీఎం చేసే దిశగా పనిచేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ గుత్తి పట్టణ అధ్యక్షుడు పాటిల్ సురేష్, సీనియర్ నాయకులు బోయ గడ్డ బ్రహ్మయ్య, చెర్లోపల్లి గ్రామంలోని పెద్దలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నారీస్వరం

# సంక్షోభంలోకి నెడుతున్న సంక్షేమ పథకాలు !!!

భారత రాజ్యాంగం ఆర్టికల్ 47 ప్రకారం "Duty of the state to raise the level of nutrition and the standard of living and to improve public health" అనగా (ఈ రాజ్యం యొక్క కర్తవ్యం ప్రజ లందరికీ పౌష్టికాహార విలువలనూ, ప్రజా ఆరోగ్యాన్ని పెంచడమూ, జీవన పురోగతిని పెంపొందించడం).

2014 జరిగిన రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్నో రకాల మార్పులు జరిగాయి... ఆర్థికంగా లోటు ఏర్పడి, రాజకీయ అనిశ్చితి అనేది నెలకొన్నది.. 2014 ఎన్నికల తర్వాత ఎంతో అనుభవం, విజనరీ కలిగిన నాయకుడని ప్రజలు నమ్మి టీడీపీకి అధికారం అప్పచెపితే గ్రాఫిక్ మాయాజాలంతో అభివృద్ధి చేస్తామని మసిపూసి మారేడుకాయ చేసినట్లు నమ్మి ఓట్లేసిన వారిని నట్టేట ముంచారు... 2019 ఎన్నికల టిడిపి ప్రభుత్వాన్ని పాతాళానికి దించి వైసీపీ ప్రభుత్వానికి అధికారం కట్ట పెడితే నవరత్నాల పేరుతో అభివృద్ధి చేస్తుంది అనుకుంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని వైసీపీ ప్రభుత్వం అప్పుల నడిసముద్రంలో తోసేస్తుంది...

సంక్షేమం అంటే నవరత్నాలు అన్నట్టుగా వైసీపీ ప్రభుత్వంలో పరిస్థితి తయారైంది. ఇతర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇవ్వడం లేదు. ఈ ఏడాది బడ్జెట్లో కూడా అదే తీరు. ముఖ్యమంత్రి ప్రారంభిస్తామన్న వైఎస్ఆర్ కల్యాణ కానుక పథకానికి బడ్జెట్లో మోక్షం లభించలేదు. విదేశీ విద్య పథకం, వైఎస్ఆర్ విద్యోన్నతి పథకానికి ఒక్క పైసా కూడా కేటాయించలేదు. గత బడ్జెట్లో వివిధ సంక్షేమ పథకాలకు జరిపిన కేటాయింపులను పూర్తిగా ఖర్చు చేయలేదు. ఆయా శాఖలకు సం బంధించి అభివృద్ధి కార్యక్రమాలు, ఇతర సంక్షేమ కార్యక్రమాలకు నిధులు ఖర్చు చేయకుండా నవరత్నాలకు మళ్లించారు. బీసీ సంక్షేమ శాఖ పరిస్థితి కూడా ఇంతే. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖలకు గతంలో కేటాయించిన నిధులను కూడా పూర్తిగా ఖర్చు చేయలేదు.

తాము చేస్తే సంసారం.. వేరే వాళ్లు చేస్తే వ్యభిచారం అని ఓ సామెత ఉంటుంది. రాజకీయాల్లో దీన్ని వందకు వంద శాతం ఉపయోగించుకుంటారు రాజకీయ నేతలు. తాము చేసేది మాత్రం సంసారం అని.. ఇతరులు చేస్తే అది వ్యభిచారం అంటారు. తాము ఏదైతే చేశారని విమర్శించామో.. ఇప్పుడు అదే చేస్తూ.. మంచే చేస్తున్నామని వాదించడం కూడా రాజకీయాల్లో ఓ భాగం. ఇలాంటివి రివర్స్ రాజకీయాలు జరుగుతూ ఉన్నా ఏపీలో ఎక్కువగా కనిపిస్తూ ఉంటాయి. మూడేళ్ల కాలంలో వైసీపీ ప్రభుత్వం చేసిన అప్పుల గురించి కనీస సమాచారం ఇవ్వలేదు., టీడీపీ హయాంలో చేసిన అప్పుల గురించి చెప్పారు. ఆ లెక్క ప్రకారం ఐదేళ్లలో రూ. లక్షా పదివేల కోట్ల అప్పులు చేసింది. కార్పొరేషన్లు%ౌ% గ్యారంటీలు ఇలా అప్పుల లెక్కలన్నీ చెప్పారు. అవన్నీ పాత విషయాలే కానీ ప్రస్తుత ప్రభుత్వం చేసిన అప్పుల వివరాలు మాత్రం చెప్పలేదు. కానీ వారు చేసిన అప్పులన్నీ అవినీతికి వెళ్లాయని.. మేం చేసే అప్పు పేదవాళ్లకు వెళ్తోందని జగన్ ప్రకటించుకున్నారు. తెలుగుదేశం పార్టీ హయాంలో చేసిన అప్పులు అవినీతి కారణం టీడీపీ వారి జేబుల్లోకి వెళ్లాయని.. తాము మాత్రం అప్పులు చేసి జనం ఖాతాల్లో వేస్తున్నామని స్పష్టం చేస్తున్నారు. తమ ప్రభుత్వం ఎప్పుడూ ఎఫ్ఆర్బీఎం పరిమితి దాటలేదని.. కానీ చంద్రబాబు ప్రభుత్వం ప్రతీ ఏడాది నిబంధనలను దాటి రుణాలు తీసుకుందని, ఇలా చేసినందునే ఇప్పుడు ప్రభుత్వానికి రూ. 16,419 కోట్ల రుణం కోత పెట్టారు అని చెప్తున్నారు. దీని కోసం కేంద్రంతో యుద్ధం చేయాల్సి వస్తుందని జనాలను నమ్మిస్తున్నారు. అప్పుడు ఇలా ఇప్పుడు మీరెలా అంటూ అధోగతి అవుతున్నా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని రాష్ట్ర భవిష్యత్తును గాలికి వదిలేసి ఒకరి మీద ఒకరు బురద చల్లుకుంటూ కాలయాపన చేస్తున్నారు...

నవరత్నాల ముసుగులో వైసీపీ ప్రభుత్వం సామాన్యుడికి గుండెల్లో ఉంటుందన్న వైసిపి నాయకుల మాటలు వింటుంటే హాస్యాస్పదంగా ఉంది... సంక్షేమం పేరుతో అభివృద్ధి చేయకుండా అప్పులు తీసుకొచ్చి వాటిని జనానికి ఎన్ని రోజులు పంచి పెడతారు. వారికి వారే విమర్శ చేసుకోవాలి ఇతర రంగాల అభివృద్ధి గురించి సమస్యల గురించి ప్రశ్నిస్తే కరోనా కష్టాలన్నీ ఏకరువు పెట్టడం వైసీపీ ప్రభుత్వానికి అలవాటైపోయి ఉంది. సంక్షేమ క్యాలెండర్ అంటూ జగన్ రెడ్డి, ఒక్క అభివృద్ధి పనికి సంబంధించి క్యాలెండర్ విడుదల చేశారా ?? అదుపులేని అప్పులతో, పాలకుల అసంబద్ధ నిర్ణయాలతో 2.51 కోట్ల జనాభా ఉన్న శ్రీలంక అతలాకుతలం అవుతుంటే 5.2 కోట్ల జనాభా ఉన్న ఏపీ పరిస్థితి ఎలా మారవచ్చో ఊహించడం కష్టం. ఇకనైనా పాలకులు సంక్షేమం పేరుతో రాష్ట్రాన్ని సంక్షోభం వైపు నెట్టేయకుండా జాగ్రత్త పడితే మంచిది. అనవసర ఖర్చులు పెట్టడం బదులు ఆదాయ మార్గాలని పెంచుకునే ఆలోచన చేసి వుంటే ప్రజలు అవస్థలు తగ్గేవి. సంక్షేమం పేరుతో ఆ పథకాలకి డబ్బు కోసం అదే ప్రజల ఆరోగ్యాన్ని తాకట్టు పెట్టిన పాలకుల అసలు రూపం ప్రజలు తెలుసుకోవాలి.

– టీం నారీస్వరం

## జనసేనాని చిత్రపటానికి పాలాభిషేకం



**సర్వేపల్లి (జనస్వరం) :** బొబ్బేపల్లి సురేష్ నాయుడు మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఎవర్ని కూడా తప్పుచేసి, తక్కువ చేసి మాట్లాడారు. వాస్తవాలనే మాట్లాడుతారు అవి అర్థం కాక పైశాచిక ఆనందాన్ని పొందుతున్న వైసిపి నాయకులు వాళ్లు పెట్టుకున్నా వాలంటీర్లని తీసుకువచ్చి మా అధినేత పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మలని తగలబెట్టడం చెప్పులు దాంట్లో వేయడం జరిగింది. మేము ఒకటే చెప్తున్నాం మీరు వాలంటరీ వ్యవస్థని ప్రభుత్వ ఉద్యోగులుగా పెట్టారా, లేదంటే ప్రజలకి సేవకులుగా పెట్టారా అనేటువంటి విషయాన్ని స్పష్టంగా తెలియజేయాలి. అదేవిధంగా వాలంటీర్లు అందరినీ కలిపి ఎవరు చెడుగా మాట్లాడారు. అందులో కొంతమంది చేసిన వికృతాలను కావచ్చు, అదేవిధంగా మిస్సయిన 31,177 మంది మహిళల ఆచూకీ కనిపెట్టని అని చెప్పి పోలీసు వ్యవస్థను గాని, ఇంటెలిజెన్స్ వ్యవస్థను గాని కోరారు. అదే విధంగా కుటుంబాలలో గోప్యంగా ఉంచవలసినటువంటి విషయాలను డేటా రూపంలో తీసుకోవడం ఎంతవరకు కరెక్టు ఆ హక్కు ఎవరిచ్చారు. అదేవిధంగా ఇంజనీరింగ్ చదివి డిగ్రీలు చదివిన వారిని ఐదువేల జీతంతో ముడిపెట్టి వాళ్ళ జీవితాన్ని చిన్నబిన్నం చేస్తున్నటువంటి రాష్ట్ర ప్రభుత్వం గతంలో ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేస్తామని చెప్పారు. మరి ఎందుకు రిలీజ్ చేయలేదు. మరి ఎందుకని ఇనాడు మా అధినేత పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మను తగలబెట్టే వాళ్ళందరూ కూడా మరి జాబ్ క్యాలెండర్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వము ఎందుకు విడుదల చేయలేదని చెప్పి సీఎం జగన్ దిష్టిబొమ్మను తగలబెట్టలేదు. మరి నాలుగు సంవత్సరాల నుంచి ఎందుకు రాజధాని నిర్మాణం జరగలేదు ఎందుకు మీరందరూ ప్రశ్నించలేకపోతున్నారు. అంటే మీకు బాధ్యత లేదా మా అధినేత పవన్ కళ్యాణ్ కొంతమందిని గురించి మాత్రమే మాట్లాడాడు ప్రింట్ మీడియాలో చూసాం. ఎన్నో సందర్భాల్లో వాలంటీర్లు డబ్బు తీసుకెళ్లిపోయారని చెప్పి వాలంటీర్లు మహిళలని అనేక విధాలుగా ఇబ్బందులు పెడుతున్నారని చెప్పి ఈ విషయాన్ని ఎన్నో సార్లు ప్రింట్ మీడియాలో కథనాలు వచ్చాయి. వాటిని పరిశీలించిన తర్వాతే మా అధినేత పవన్ కళ్యాణ్ మాట్లాడుతారే తప్ప మీలాగా స్క్రిప్ట్ రాసుకొని దాన్ని చదవడానికి కూడా చేతరాక కింద మింద బడిదోలాడే వ్యక్తి కాదు మా అధినేత పవన్ కళ్యాణ్ ఆయన ఏదైనా ఉంటే స్పష్టంగా చెప్తారు. ఆయన ఏదైనా తప్పుగా మాట్లాడి ఉంటే పబ్లిక్ గానే క్షమాపణ చెప్తారే తప్ప, నీ వైసిపి గుండాలకి భయపడి ఆయన ఎవరికీ క్షమాపణ చెప్పడు ఈ విషయాన్ని మీరు గుర్తు పెట్టుకోండి. ఈ కార్యక్రమంలో ముత్తుకూరు మండల సీనియర్ నాయకులు రహీం, మండల అధ్యక్షుడు గణపతి, వీరబాబు, శీను, ఖాజా, శ్రీహరి, అశోక్, చీన, అంజనెలు, ఫణి, సుమంత్, వెంకటేష్, సుమన్, అజయ్, సాయి తదితరులు పాల్గొన్నారు

## నేడు పవన్ కళ్యాణ్ తిరుపతి పర్యటన

**తిరుపతి (జనస్వరం) :** జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సోమవారం తిరుపతి ఎస్పీని కలిసి శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పోలీసులు పార్టీ నాయకుడు కొట్టే సాయిపై వ్యవహరించిన తీరును ప్రశ్నించడానికి, వినతి ఇవ్వడానికి రానున్న సందర్భంగా తిరుపతి ప్రెస్ క్లబ్‌లో జిల్లా అధ్యక్షులు హరిప్రసాద్ ఆధ్వర్యంలో నియోజకవర్గ ఇన్చార్జి వినుత కోటా మీడియా సమావేశం నిర్వహించి పర్యటనకి సంభందించిన వివరాలు తెలియజేశారు. సోమవారం ఉదయం 9.30 గం.కు పవన్ కళ్యాణ్ రేణిగుంట విమానాశ్రయం చేరుకోనున్నారు. అనంతరం 10.30 గం. తిరుపతి ఎస్పీ గారిని కలిసి వినతి పత్రం ఇవ్వనున్నారు. మీడియా సమావేశం అనంతరం తిరుపతి ఎస్పీని కార్యాలయంలో పవన్ కళ్యాణ్ పర్యటన మరియు రూట్ మ్యాప్ గురించి అడిషనల్ ఎస్పీతో చర్చించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ఇంఛార్జి కిరణ్ రాయల్, టౌన్ ప్రెసిడెంట్ రాజా రెడ్డి, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు దండి రాఘవయ్య, రాష్ట్ర అధికార ప్రతినిధి కీర్తన, జిల్లా కార్యదర్శి కొట్టే సాయి, నాయకులు కృష్ణయ్య, బాబ్జీ పాల్గొన్నారు.




# జగన్... ప్రతి పైసాకు లెక్క చెప్పు!

(మొదటిపేజీ తరువాయి)

2021-22 ఆర్థిక సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ ట్రెజరీకు లెక్క చెప్పకుండా సర్దుబాటు పేరుతో పక్కదోవ పట్టించిన సొమ్ము రూ.11,237 కోట్లు. 2 లక్షల సర్దుబాట్లు ఈ నిధులకు ఉన్నాయని చెప్పారు. అయితే వీటికి సరైన లెక్కలు, పత్రాలు ఇప్పటికీ సమర్పించలేదు. ఇంట్లో అనుకున్న దానికంటే అధిక ఖర్చు లేదా కొత్త ఖర్చు తగిలితే ముందుగా అనుకున్న బడ్జెట్ ను సర్దుబాటు చేసి, కొత్త బడ్జెట్ లో లెక్క చూపుతాం. మరీ సర్దుబాటు బిల్లులకు ఎందుకు లెక్కలు లేవు..? దీనికి కూడా జగన్ కచ్చితంగా సమాధానం చెప్పి తీరాల్సిందే. సంక్షేమం అంటే డబ్బులు పంపిణీ అనే భ్రమలో ఉన్న జగన్ కు సంక్షేమం తాలుకా అసలు విషయాలు అర్ధం కావు. బడ్జెట్ లో సంక్షేమం కోసం ఇతరత్ర విషయాలకు కేటాయించిన నిధులను దారి మళ్లించడం మాత్రమే తెలుసు. ధరల స్థిరీకరణ కోసం కేటాయించిన రూ.3 వేల కోట్లు ఏమయ్యాయి..? రైతు పెన్షన్ కానుక కోసం కేటాయించిన రూ. 1800 కోట్లు ఎటు పోయాయి..? ఆస్పత్రులు నిర్వహణ కోసం వెచ్చించిన రూ.390 కోట్లకు లెక్క లేవి..? ఇవేవి సంక్షేమం లెక్కలోకి రావా..? ఆస్పత్రుల్లో వైద్యులు లేరు. యంత్రాలు లేవు. అన్నిటికీ ఆరోగ్యశ్రీ మంత్రదండం కాదు, ఆస్పత్రుల్లో కనీస సౌకర్యాల కోసం కేంద్రం రూ.250 కోట్లు ఇస్తే, వాటిని మళ్లించారు. ఆస్పత్రులను గాలికి వదిలేశారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖకు అనుబంధంగా ఉండే వికలాంగుల శాఖ కోసం రూ.537 కోట్ల బడ్జెట్ సొమ్మును వారికి రూపాయి కూడా వినియోగించలేదు. ఈ డబ్బంతా ఏమైంది..? ఎటు వెళ్లింది..? దీనికి కచ్చితంగా జగన్ లెక్క చెప్పాల్సిందే. ఇవన్నీ ప్రజల సమస్యలు,

**అమ్మనీ, నా భార్యనీ, పిల్లల్నీ తిట్టిస్తున్నారు.**

వైసీపీ పాలనలో జరుగుతున్న అన్యాయాలు. ప్రజాధనం కాపాడేందుకు, ప్రజల తరపున జగన్ కు నేను సంధించే ప్రశ్నలు. వీటికి సూటిగా సమాధానం చెప్పే దమ్ము, ధైర్యం లేకనే నా వ్యక్తిగత జీవితాన్ని విమర్శిస్తాను. కనీసం ఇంట్లో నుంచి బయటకు రాని మా అమ్మను, నా భార్యను, పిల్లలను సైతం చెప్పలేని భాషలో తిడతారు. నేను ప్రజల కోసం అన్నీ పడతాను. కచ్చితంగా వీరిని వదలకుండా ప్రశ్నిస్తుంటాను.

**అవినీతిపై నివేదిక ఇస్తే బదిలీ బహుమతి**

ఏలూరు నగరపాలక సంస్థలోని అన్ని విభాగాల్లోనూ జరుగుతున్న అవినీతి మీద 1800 పేజీల రిపోర్టును ఐఏఎస్ అధికారి అరుణ్ బాబు ప్రభుత్వానికి ఇస్తే ఇప్పటి వరకు దాని మీద చర్యలు లేవు. ఇచ్చిన నివేదిక ఏమైందో తెలియదు. వైసీపీ నాయకులు చేసిన తప్పులను సివిల్ సర్వీస్ అధికారులు ఎత్తిచూపినా పాలకుల నుంచి స్పందన ఉండదు. బహుమతిగా బదిలీ చేస్తారు. ఏలూరు నగరంలో 300 మందికి వింత వ్యాధి సోకి అప్పటికప్పుడు మూర్చపోతే అసలు దానికి కారణం ఏమిటో, వచ్చిన నివేదికలు బయటపెట్టిన దాఖలాలు ఉండవు. 3 వేల మంది కార్మికులకు దారి చూపే శ్రీ కృష్ణా జ్యూట్ మిల్ సమస్యకు పాలకులు దారి చూపలేకపోయారు. ఏలూరు నగరానికి తమ్మిలేరు వరద నుంచి రక్షణ ఇచ్చే గోడను ఇన్ని సంవత్సరాలు కావొస్తున్నా. నిర్మించలేకపోయారు. అన్నింట్లో అభివృద్ధి సాధించిందని చెప్పుకునే ఏలూరు నగరంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సొంత భవనం లేదు. దీనికోసం రూ.8 కోట్ల ప్రతిపాదనలు కాగితాలకు పరిమితం అయ్యాయి. నగరవాసుల కల అయిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి ఏళ్లు గడుస్తున్నా మోక్షం లేదు. ఇలాంటి ఏలూరు నగరానికి ఎన్నో సమస్యలున్నాయి. బుగ్గలు నిమిరి, ముద్దులు పెట్టే వారిని నమ్మి మోసపోకండి.. కచ్చితంగా మనకు ఎవరు నిలబడతారు..? మన సమస్యల్ని నిజాయతీతో ఎవరు తీరుస్తారని ఆలోచించి జనసేనకు నిలబడండి. విద్యా, వైద్యం, ఉపాధి కోసం జనసేన పార్టీ కట్టుబడి ఉంది. నా అంతిమ లక్ష్యం రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ ఈ మూడు అందేలా చూడటానికి కట్టుబడి ఉంటాను.

**కొల్లేరు పరిరక్షణకు జనసేన నిలబడుతుంది.**

జనసేన మూల సిద్ధాంతం అయిన పర్యావరణ పరిరక్షణ అభివృద్ధికి మేం కట్టుబడి ఉంటాం. ఒకప్పుడు సుమారు 20 లక్షల పకులతో, 65 రకాల మందులుచేపల జాతులతో కళకళలాడే కొల్లేరుకు కచ్చితంగా పునర్వైభవం తీసుకొస్తాం. కొల్లేరు నీరు బయటకు వెళ్లే దారి లేక ఇప్పటికి 75 గ్రామాలు నిత్యం ముంపులో మునిగిపోతున్నాయి. ఈ సమస్యలను తీర్చేందుకు కొల్లేరుపై సమగ్ర అధ్యయనం చేసి, కొల్లేరు అభివృద్ధికి కట్టుబడి జనసేన పని చేస్తుంది. ఒకప్పుడు కేవలం 3 శాతం ఉప్పు నీరుగా ఉండే కొల్లేరులో ఇప్పుడు 12 శాతం ఉప్పు లవణాలు రావడం ప్రమాద సంకేతం. విషతుల్యంగా మారుతున్న కొల్లేరు పరిస్థితిని అంచనా. వేసి, దాని పరిరక్షణకు జనసేన కట్టుబడి ఉంటుంది.

**మద్యంలో రూ.30 వేల కోట్లకు లెక్కల్లేవ్**

రాష్ట్ర అభివృద్ధి చెందడం అంటే జగన్ కుటుంబం, మంత్రులు, ఎమ్మెల్యేల కుటుంబాలు అభివృద్ధి చెందడం కాదు. ప్రజల జీవన ప్రమాణాలు పెరగాలి. కనీస మౌలిక వసతులు మెరుగవ్వాలి, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు రావాలి. ఒకవైపు రాష్ట్రం లక్షల కోట్ల అప్పుల్లోకి కూరుకుపోతుంటే ఎమ్మెల్యేలు, మంత్రులు వందల కోట్లకు పడగలెత్తుతున్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సంపూర్ణ మద్యపాన నిషేధం అని చెప్పిన పెద్ద మనిషి ఒక్క మద్యం మీదనే రూ.1.25 లక్షల కోట్లు. ఆదాయాన్ని ఆర్జించాడు. ఇందులో రూ. 97 వేల కోట్లకే లెక్కలు చూపించి దాదాపు రూ. 30 వేల కోట్లు దోచేశారు. ఈ డబ్బును వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మీ ఓట్లు కొనడానికి ఉపయోగిస్తారు. వీళ్ల దోపిడీకి అడ్డు వస్తోందని ప్రభుత్వ మద్యం షాపుల్లో డిజిటల్ పేమెంట్స్ ను తీసేశారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో కల్తీ మద్యం తాగి బంగారెడ్డిగూడెంలో 32 మంది చనిపోయారు. 32 మంది ఆడపచుడుల మెడలో తాళిబొట్లు తెంపేసిన ప్రభుత్వం ఇది. జగన్.. నువ్వు తెంపేసిన తాళి బొట్లు ఇవి. వారి వేదన, గుండె ఘోష ఊరికనే పోదు.

**పరదాల చాటున దాక్కునే మహారాణిలా ముఖ్యమంత్రి**

ముఖ్యమంత్రి మాట్లాడితే నేను హైదరాబాద్ లో ఉంటాను. సినిమా షూటింగులకు వెళ్తాను అంటాడు. ఆయనలా నాకు అక్రమ సంపాదన లేదు. ఆయన నాన్నగారిలా మా నాన్నగారు ముఖ్యమంత్రి కాదు. ప్రతి సాగునీటి ప్రాజెక్టులో 6 శాతం పర్సంటేజ్ తీసుకోలేదు. మా నాన్న ఏదో చిన్న ప్రభుత్వ ఉద్యోగి మాత్రమే. నేను సినిమా చేస్తే వచ్చిన డబ్బులతోనే ఆత్మ హత్యలకు పాల్పడిన కౌలు రైతు కుటుంబాలను ఆదుకుంటున్నాం. అదే డబ్బుతో పార్టీ కార్యకర్తలకు బీమా సౌకర్యం కల్పిస్తున్నాం.. నిజాయతీగా నా రెక్కల కష్టంతో సంపాదిస్తున్నాను. అంతే తప్ప నీలా తండ్రి పదవిని అడ్డం పెట్టుకొని అడ్డగోలుగా దోచేయలేదు. వైసీపీ అధికారంలోకి వచ్చిన ఈ నాలుగేళ్లలో ముఖ్యమంత్రి ఎప్పుడైనా ఒక్క ప్రెస్ మీట్ పెట్టడం చూశారా ? ఆయనకు మీడియాతో మాట్లాడాలంటే వణుకు. ప్రభుత్వం ఏం చేసిందో చెప్పాలని దడ. ఆయన పాలనా లోపాలను ఎక్కడ బయటకు తీస్తారోనని భయం.. బహిరంగ సభలకు వెళ్లినా మహారాణిలా ఎవరికి కనిపించకుండా పరదాల దాటున దాక్కొని వెళ్తారు. ప్రజా సమస్యలు తెలుసుకోవడానికి ఏ పల్లెకు వెళ్లని దానికి ఆయన తాడేపల్లిలో ఉంటే ఏంటి? దాచేపల్లిలో ఉంటే ఏంటి?

**జీవోలను బయటపెట్టని చీకటి ప్రభుత్వం**

భారతదేశం టిక్ టాక్, చైనా ఫేస్ బుక్ బ్యాన్ చేస్తే... జగన్ ప్రభుత్వం జీవోలను బ్యాన్ చేసింది. ఇచ్చిన జీవోలన్నీ రహస్యంగా ఉంచుతున్నారు. వైసీపీ ప్రభుత్వం దిగిపోయాక రహస్యంగా ఉంచిన జీవోలన్నీ బహిర్గంతం చేస్తాం. జగన్ ఏ ఊరులో దాక్కున్నా ప్రజలకు సమాధానం చెప్పేలా చేస్తాం. 2021-22 సంవత్సరంలో దాదాపు 37,942 రోడ్డు ప్రమాదాలు జరిగితే... అందులో 14,230 మంది చనిపోయారని డీజీపీ గారు చెప్పారు. అంటే ప్రతి మూడు యాక్సిడెంట్లకు ఒకరు చనిపోయారు. ఈ ప్రభుత్వం రోడ్లు సక్రమంగా వేస్తే ఇన్ని ప్రాణాలు గాల్లో కలిసిపోయేవి కాదు. రోడ్లు వేయనికాడికి రహదారుల అభివృద్ధి సంస్థ నుంచి అప్పులు తెచ్చి ఏం చేశారు..? చెత్తను శుభ్రం చేసే రెల్లీ కార్మికుల నుంచి కూడా చెత్త పన్ను వసూలు చేస్తున్న చెత్త ముఖ్యమంత్రి జగన్ మాత్రమే. అనాధ శవాలకు దహన సంస్కారాలు చేస్తున్న వారిపై కూడా ఈ దుర్మార్గ ప్రభుత్వం దాడికి పాల్పడింది. ఫ్లాప్ సంస్థకు చెందిన ఫ్రీజర్ బాక్సులు భద్రం చేసే గోదాంను కూలగొట్టింది.

**మహిళల అక్రమ రవాణాకు అదే కారణం**

వైసీపీ అధికారంలోకి వచ్చాకా దాదాపు 30 వేల మంది ఆడబిడ్డలు అదృశ్యం అయిపోయారు. వారిలో 12 నుంచి 14 వేల మందిని కాపాడామని పోలీసులు చెబుతున్నారు. కాపాడిన వారిని పక్కన పెడితే మిగిలిన వారి సంగతి ఏంటి? ఇప్పటివరకు ముఖ్యమంత్రి కానీ, పీజీ కానీ దీనిపై ఒక్క సమీక్ష చేయలేదు. ముఖ్యమంత్రి ఇంట్లో ఆడపడుచులు మిస్ అయితే ఇలానే స్పందిస్తారా? ఈ మిస్సింగ్ వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని కేంద్ర నిఘా వర్గాలు చెప్పాయి. వైసీపీ అధికారంలోకి వచ్చాక ఇంతస్థాయిలో మానవ అక్రమ రవాణా జరడానికి కారణం గ్రామ వాలంటీర్ల ద్వారా సేకరిస్తున్న సమాచారమే. రహస్యంగా సేకరిస్తున్న సమాచారం కొన్ని అసాంఘిక వర్గాలకు చేరుతోందని కేంద్ర నిఘా వర్గాలు చెబుతున్నాయి. ఏ కుటుంబంలో ఎంతమంది ఆడవారు ఉన్నారు. వారిలో ఒంటరి మహిళలు ఎంతమంది వంటి సమాచారం అసాంఘిక, సంఘ విద్రోహ శక్తులకు చేరడం వల్లనే మానవ అక్రమ రవాణా పెరిగిపోయిందని చెప్పారు. దీని వెనుక వైసీపీ పెద్దల హస్తం ఉందని చెప్పారు. దీనిపై మీడియా కూడా దృష్టి సారించి, అసలు విషయాలు బయటకు తీయాలి. ఇంతమంది ఆడపడచుల ఉసురు తీస్తున్న జగన్ ప్రభుత్వం తప్పక శిక్ష అనుభవిస్తుంది. దారి దోపిడీ చేసే దొంగలకు... చెత్త పన్నుతో సహా అన్ని రకాల పన్నులను వేసి ప్రజలను దోచేస్తున్న జగన్ కు పెద్ద తేడా లేదు. ఇది నా నేల, నా సమాజం, నా దేశం అని అన్ని వదులుకొని రాజకీయాల్లోకి వచ్చాను. గెలిచినా, ఓడిపోయినా నా పోరాటం ఆగదు. అన్నింటికీ తెగించే రాజకీయాల్లోకి వచ్చాను. నా తల్లిని, భార్యను, బిడ్డలను తిడితే భయపడతాను అనుకోకు. జగన్ నువ్వు విలువలు లేనివాడిని, క్రిమినల్ అని తెలుసు. మా దురదృష్టం ఏంటంటే నీలాంటి వాడు ముఖ్యమంత్రి కావడమే. పోలీసులను కొట్టిన నీకు డీజీపీ, పోలీస్ వ్యవస్థ సెల్యూట్ చేస్తోంది. ప్రజాస్వామ్య పరిరక్షణకు మనందరం కలిసి కృషి చేయాలి. చాలా మంది ముఖ్యమంత్రులు, ప్రధాన మంత్రులు వచ్చారు వెళ్లిపోయారు. ప్రజల కోసం పనిచేసిన వారు మాత్రమే గుర్తుంటారు. పదవుల కోసం వెంపర్లాడితే పదవులు రావు. సమాజంలో మార్పు కోసం నిస్వార్థంగా పోరాటం చేస్తే అధికారం దానంతట అదే వస్తుంది. ఓటు వేసేటప్పుడు ఒక్కసారి ఆలోచించి ఓటు వేయండి. మన భవిష్యత్తు మారేలా నిర్ణయం తీసుకోండి" అన్నారు.



# విజయవంతంగా కొనసాగుతున్న జనసేన జయభేరికి జననీరాజనం..

**అనంతపురం (జనస్వరం) :** జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలను సిద్ధాంతాలను వివరిస్తూ.. తాము అధికారంలోకి వస్తే అనంత నగరానికి ఏమి చేయబోతున్నాము రూపొందించిన మేనిఫెస్టోను పంపిణీ చేస్తూ జనసేన అనంతపురం అర్బన్ ఇంచార్జ్, జిల్లా అధ్యక్షులు టి.సి.వరుణ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జనసేన జయభేరి కార్యక్రమానికి జననీరాజనం లభిస్తోంది. సోమవారం పాతూరు ఆసరమల్లా వీధిలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఇంటింటికి వెళుతూ టి.సి.వరుణ్ ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకుంటున్నారు. సమస్యల పట్ల అవగాహన, వాటి పరిష్కారాల పట్ల చిత్తశుద్ధి కలిగిన జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ని ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ఆమిదాల




వీధిలో డ్రైనేజీ సమస్యను పరిష్కరిస్తాం.. జనసేన జయభేరి కార్యక్రమంలో భాగంగా ఆమిదల వీధికి చేరుకున్న టి.సి.వరుణ్ దృష్టికి స్థానిక మహిళలు డ్రైనేజీ సమస్యను తీసుకొచ్చారు. ఇందుకు వెంటనే స్పందించిన ఆయన రెండు రోజుల్లో డ్రైనేజీని శుభ్రం చేయించడంతో పాటు సొంత నిధులతో బండలు వేయిస్తానని హామీ ఇచ్చారు. దీంతో స్థానిక మహిళలు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో

ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు పొదిలి బాబు రావు, రాప్తాడు ఇంచార్జ్ పవన్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మర నాగేంద్ర, జిల్లా కార్యదర్శులు రపా ధనుంజయ్, కిరణ్ కుమార్, జయమ్మ, అవుకు విజయ్ కుమార్, ముప్పూరి కృష్ణ, నగర ఉపాధ్యక్షులు జక్కిరెడ్డి ఆదినారాయణ, నగర ప్రధాన కార్యదర్శిలు రోల్ల భాస్కర్, మేదర వెంకటేష్, హుస్సేన్, దరాజ్ భాష నగర కార్యదర్శిలు లాల్ స్వామి, మురళి, మతి.జిక్కిరెడ్డి పద్మావతి, వెంకటరమణ, నెట్టిగంటి హరీష్, ఆకుల అశోక్, మండల అధ్యక్షులు తోట ఓబులేసు, కార్యక్రమాల కార్య నిర్వహణ కమిటీ సభ్యులు సంతోష్, నాయకులు చరణ్, కట్టెల శీన, కాకర్ల శీను, హిద్దూ, బాబ్జాన్, సల్మాన్, నజీమ్, చంద్ర, దేవరాయల విజయ్, విశ్వనాథ్, వీరమహిళలు పార్వతి, సరిత పాల్గొన్నారు.

# విజయనగరం నియోజకవర్గ ఐటీ కోఆర్డినేటర్స్, మండల అధ్యక్షులు సమావేశం



**విజయనగరం (జనస్వరం) :** ఐటీ వింగ్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన ఉమ్మడి విజయనగరం జిల్లా నియోజకవర్గ ఐటీ కోఆర్డినేటర్స్, మండల అధ్యక్షులు సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రస్తుత స్థానిక పరిస్థితులు చేస్తున్న కార్యక్రమాలు చేయబోతున్న కార్యక్రమాలు ప్రస్తావించారు. డేటా కలెక్షన్, మండల అధ్యక్షలను, జిల్లా కో ఆర్డినేటర్స్ ను సమన్వయ పరిచారు. ఇలాంటి కార్యక్రమం ఇదివరకు ఎవరూ సాహసించలేదని అన్ని విధాలుగా తమ శక్తి మేర సహకరించుకొని పార్టీ పురోగతికి తోడ్పడుతూ ఉంటామన్నారు. ఇలాంటి సమావేశాలు మరెన్నో జరగాలని ఇలాంటి మంచి ఆలోచనలకు తెర లేపి అన్ని విభాగాలను ఒక దగ్గర చేర్చి అవగాహన కల్పించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర రీజినల్ ఐటి కోఆర్డినేటర్ గేదల సతీష్, ఐటీ కోఆర్డినేటర్స్, మండల అధ్యక్షులు పాల్గొన్నారు.

# వీరమహిళా విభాగం ఆధ్వర్యంలో నిరసన

**విజయనగరం (జనస్వరం) :** అంబేద్కర్ విగ్రహం దగ్గర శాంతీయుతంగా ఝాన్సీ వీర మహిళా విభాగం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. మహిళ కమిషన్ వాసురెడ్డి పద్మని నిలదీసే కార్యక్రమం చేయదలిచిన నెల్లిమర్ల ఎమెల్యే బడికొండ అప్పలనాయుడు చేసిన కార్యక్రమానికి నిరసనగా జన సైనికులు వీర మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. బాలాజీ జంక్షన్ నుంచి పాదయాత్రగా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ ఆఫీస్ వరకు వెళ్లి జిల్లా ఎస్పీకి విషయం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలవలస యశస్వి, లోకం మాధవి, మహిళా విభాగం తుమ్మి లక్ష్మీ రాజ్, మాత గాయత్రి పత్తివాడ కృష్ణ వేణి. రౌతు కృష్ణవేణి. గంట్లన పుష్పకుమారి. పాతవి దుర్గా మాధవి, జనసేన రాష్ట్ర కార్యక్రమాల నిర్వహణ కార్యదర్శి బాబు పాలూరు, మర్రాపు సురేష్, తుమ్మె అప్పలరాజు దొర ఆదాడ మోహన్ రవి తేజ తేడా బాలు తత్తటి సూర్య ప్రకాష్ దిండి రామారావు జలపారి అప్పటి ద్వారా తదితరులు పాల్గొన్నారు.



# పవన్ కళ్యాణ్‌పై వ్యక్తిగత విమర్శలు చేస్తే సహించేది లేదు

**పామిడి (జనస్వరం) :** జనసేనపార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌పై వైసీపీ చేస్తున్నటువంటి వ్యక్తిగత విమర్శలను నిరసిస్తూ పామిడి మండలం జనసేన పార్టీ మండల అధ్యక్షుడు ఎం.ధనుంజయ ఆధ్వర్యంలో అంబేద్కర్ సర్కిల్‌లో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి వాసగిరి మణికంఠ, సంయుక్త కార్యదర్శి అరికెరి జీవన్ కుమార్, గుత్తి పట్టణ అధ్యక్షులు పాటిల్ సురేష్ హాజర య్యారు. అనంతరం జనసేన నాయకులు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ప్రశ్నిస్తే ఆయన వ్యక్తిగత జీవితంపైన విమర్శలు చేయడం తగదన్నారు. రైతులు, ఉద్యోగస్తులు, మహిళలకు, యువతకు ఏమి చేయని ఇటువంటి ప్రభుత్వాలు అవసరమా అన్నారు. అధికారం లేకపోయినా రాష్ట్రంలో రైతులను ఆదుకున్న ఏకైక నాయకుడు పవన్ కళ్యాణ్ అన్నారు. మీకు ఉన్నది ఆరు నెలలు మాత్రమే చేతనైతే ప్రజలకు మేలు చేయ



ండి అంతేకానీ పవన్ కళ్యాణ్ వ్యక్తిగత జీవితంపై విమర్శలు చేస్తే తగిన మూల్యం చెల్లించుకుంటారని వైఎస్ ఆర్సిపి నాయకులపై మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో పామిడి మండల జనసేన పార్టీ నాయకులు రాము, అనిల్ కుమార్, సూర్య, అబ్దుల్, శివ కుమార్, శరత్ బాబు, భాస్కర్ గౌడ్, ధన, రత్న, రంగరాజు, శబరీష్, మహమ్మద్ హబీబ్, పార్టీ నాయకులు జనసైనికులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిని శిక్షించాలి

**వేమూరు (జనస్వరం) :** వేమూరు పోలీస్ స్టేషన్లో జనసేన పార్టీ నాయకులు పవన్ కళ్యాణ్‌పై సోషల్ మీడియాలో అనుచితి వ్యాఖ్యలు చేసిన వర్రా రవీంద్రా రెడ్డి, గుర్రపాటి




దేవేందర్ రెడ్డి, యనమల నాగార్జున యాదవ్ అను వైసీపీ పార్టీ కార్యకర్తలపై వేమూరు పోలీస్ స్టేషన్లో జనసేన పార్టీ నాయకులు కంప్లైంట్ ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి సోమవరపు అనురాధ మాట్లాడుతూ మా నాయకుడుపై ఇటువంటి అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిని జనసేన పార్టీ తరుపున మేము తీవ్రంగా ఖండిస్తున్నామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కొల్లూరు మండల అధ్యక్షుడు చాలమయ్యా, వేమూరు మండల అధ్యక్షు రాజేష్, చుండూరు మండల అధ్యక్షుడు శ్రీరామ్ మూర్తి, ఎమ్మార్పీఎస్ నాయకులు దాసు క్రాపా నాని జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విధానాలపై ప్రజలలో అసంతృప్తి : కందుల నాగరాజు



**విశాఖపట్నం (జనస్వరం) :** విశాఖ దక్షిణ నియోజకవర్గం జనసేన నాయకులు, 32వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పవనన్న ప్రజా బాట కార్యక్రమం 74వ రోజుకు చేరుకుంది. సోమవారం నియోజకవర్గంలోని 33వ వార్డులో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ప్రతి గడపగడపకు వెళ్లి ప్రజల నుంచి నేరుగా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతానని హామీ ఇచ్చారు. అనంతరం 33వ వార్డు, అమ్మవారివీధి లో పుష్పవతి అయిన అమ్మాయి జాహ్నవికి పట్టు బట్టలు, వెండి పట్టీలు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ పవనన్న ప్రజా బాట కార్యక్రమంలో ప్రజల పడుతున్న కష్టాలను నేరుగా తెలుసుకోవడం జరిగిందన్నారు. దక్షిణ నియోజకవర్గంలోని ప్రతి వార్డులో పర్యటించి నేరుగా ప్రజలను కలుసుకోవడం జరిగిందన్నారు. ప్రభుత్వ విధానాలపై ప్రజలలో అసంతృప్తి ఉందని చెప్పారు. ప్రభుత్వ మార్పు ప్రజలు కోరుతున్నారని తెలిపారు. పవన్ కళ్యాణ్ అధికారంలోకి వస్తే ప్రజలకు మంచి జరుగుతుందని అందరూ భావిస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే కచ్చితంగా పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి అవ్వాలని డాక్టర్ కందుల చెప్పారు. ప్రజల మంచి కోసం ఏం చేయడానికి అయినా సరే తాను సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. పవనన్నా ప్రజాబాట కార్యక్రమం నిర్విరామంగా కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నారాయణ రెడ్డి, మని, రాజేశ్వరి, జాన్సీ, దుర్గ, కుమారి, జనసేన యువనాయకులు కందుల కేదార్నాథ్, కందుల బద్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మలు తగలబెట్టడాలు హేయమైన చర్య



**ధర్మవరం (జనస్వరం) :** రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి తన స్వగృహంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. మీడియా ముఖంగా మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ వైసీపీ వాలంటీర్ వ్యవస్థని కించపరచలేదని వాలంటీర్ వ్యవస్థలోని లోపాలను ఎత్తి చూపారన్నారు. వైసీపీ నాయకులు వాలంటీర్ వ్యవస్థ ద్వారా కుటుంబ డేటాను తీసుకొని దుర్వినియోగం చేస్తున్నారని మాత్రమే పవన్ కళ్యాణ్ తెలియజేశారన్నారు. వైసీపీ నాయకులు పవన్ కళ్యాణ్ మాటలను వక్రీకరిస్తున్నారని పవన్ కళ్యాణ్ బహిరంగ సభలో మహిళలకు మద్దతుగా మాట్లాడారని అలాగే ప్రతి వ్యవస్థలోను తప్పులు ఉంటాయని అలాగే వాలంటీర్ వ్యవస్థలో కూడా తప్పులు ఉన్నాయని తెలియజేసినందుకు ఇలా ర్యాలీలు, పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మలు తగలబెట్టడాలు హేయమైన చర్యని తీవ్రంగా ఖండించారు.

# రాష్ట్ర ప్రజలని, యువతని గాలికి వదిలేసిన జగన్ రెడ్డి

**సర్వేపల్లి (జనస్వరం) :** బొబ్బేపల్లి సురేష్ నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎంకి తెలుగు చదవడం రాదు ఎవరన్నా చెప్పింది తెలుగులో చెప్పింది కూడా అర్థం చేసుకునే స్థితిలో లేడు ఆయనకు ఎవరైనా స్క్రిప్ట్ రాసిస్తే దానిని చూసి కూడా చదవలేని స్థితిలో ఉన్నాడు. ఆయనతోపాటు రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు వాళ్లతోపాటు వాలంటరీ వ్యవస్థను కూడా అలాగే తయారు చేయాలని చూస్తున్నారు. మా అధినేత పవన్ కళ్యాణ్ స్పష్టంగా క్షుణ్ణంగా బంగారు భవిష్యత్తు కలిగిన యువత వాళ్ళ భవిష్యత్తుని వాళ్లని అన్ని విధాల వాడుకొని సర్వనాశనం చేస్తున్న



వైసీపీ అనే విధంగా వివరించడం జరిగింది. ఆ వివరణని వీళ్ళకి పూర్తిస్థాయిలో అర్థం కాకపోగా వీళ్ళు అనేక విధాలుగా మా అధినేత పవన్ కళ్యాణ్‌ని ఇబ్బందులు పెట్టాలని ఆలోచనతో వీళ్ళకి తొత్తులైనటువంటి కొంత మంది చేత ఆయన ఫోటోలను తగలబెట్టడం చెప్పులు దండలు వేయడం అనే అండ చందంగా శునకానందాన్ని పొందుతున్నారన్నారు. రాష్ట్రాన్ని రాష్ట్ర ప్రజలని యువతని గాలికి వదిలేసి కోట్ల రూపాయల అవినీతి చేస్తూ పైశాచిక ఆనందాన్ని పొందుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ రెడ్డి ఇకనైనా నీ పైశాచికపు చేస్తారని మానుకొని రాజ్యాంగబద్ధంగా నియమ నిబద్ధతతో పరిపాలన కొనసా గించాలని, అదేవిధంగా యువతని తప్పుడుగా పట్టేవ కుండా వాళ్ల భవిష్యత్తుని దృష్టిలో పెట్టుకొని పరిపాలన కొనసాగించాలని మేము గౌరవప్రదంగా హితువు చెప్తున్నా మీరు అలా విని అర్థం చేసుకోలేని పక్షంలో మీకు ఎలా చెప్పాలో కూడా మాకు తెలుసన్నారు. మేము చెప్పే విధా నంతో చెప్పి మిమ్మల్ని సరైన మార్గంలో పెట్టగల శక్తి సామర్థ్యాలు జనసేన పార్టీకి ఉన్నాయి కాబట్టి ఇకనైనా మారండి. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పినిశెట్టి మల్లికార్జున్, రహీం, ఖాజా, శ్రీహరి, అశోక్, దినేష్, సుమన్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ని విమర్శిస్తే గుడ్డలు ఊడదీసి కొడతాం



**కళ్యాణదుర్గం (జనస్వరం) :** కళ్యాణదుర్గం నియోజకవర్గం జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ “జన సైనికుల ఆత్మీయ సమావేశం” ఏర్పాటు చేశారు. విలేకరుల సమావేశంలో జనసేన నాయకులు మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో కేవలం 1400 మంది కాదు 30 వేల మంది అమ్మాయిలు మిస్ అయ్యారు. సుగాలి ప్రీతి హత్య కేసు గురించి ఇంకా పెండింగ్ లోనే ఉంది అది ఏం చేశారు, నిన్నటి రోజు రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ కార్యకర్తలు సరైన వేతనాలు లేవని నిరసన ర్యాలీలు చేశారు. వైసిపి నాయకులు పవన్ కళ్యాణ్ భార్యల గురించి వ్యక్తిగత జీవితం గురించి ఆయన పెళ్లిళ్లు గురించి దారుణం గా విమర్శించారు. అనంతపురం జిల్లాలో ఒక గ్రామ వాలంటీర్ మహిళకు రావలసిన పెన్షన్ డబ్బులు కాజేసి పరారయ్యాడు, బెలుగుప్ప మండలంలో సచివాలయ సిబ్బందితో కలిసి గ్రామ వాలంటీర్లు అందరూ సచివాలయంలోనే మందు తాగి డాన్స్ చేశారు. రోజాకు మంత్రి పదవి వచ్చిన ప్రారంభంలో రాష్ట్రంలో ఒక వారంలోనే ముగ్గురు అమ్మాయిలపై అత్యాచారం జరిగింది. దీనిపై మీ స్పందన ఏంటి రోజాగారు అని అడిగితే “రెండు మూడు రేప్ లకే ఇంత రాద్ధాంతమా”అని రోజా గారు మాట్లాడడం కరెక్టేనా? మీ ఇంట్లో ఆడ పిల్లలకు ఇలాగే జరిగితే మీరు ఇలాగే మాట్లాడతారా రోజా పువ్వు గారు. మీరు మహిళ రోజా కాదు బ్రోకర్ రోజా జాగ్రత్తగా మాట్లాడు అని హెచ్చరించారు. ఇలాంటి వారిపైనే పవన్ కళ్యాణ్ గారు మాట్లాడారు. నిరసన చేసిన వాలంటీర్లందరికీ ఇవి తెలిదా? మీరు ఇప్పటికైనా మారకపోతే మీ బ్రతుకులు ఇంతే! మీరు వైసీపీకి బానిసలు గానే ఉండిపోతారు. మహిళా కమిషన్ చైర్మన్ వాసి రెడ్డి పద్మ ఇవన్నీ నీకు కనిపించలేదా ఎక్కడున్నావు? ఎవరితో ఉన్నావు? ఏం చేస్తున్నావు? నీకు ఇంగిత జ్ఞానం ఉందా? అని అడుగుతున్నాము. అలాగే ఈ రాష్ట్ర వైసీపీ మంత్రులు ఎమ్మెల్యేలు నాయకులు “కాగ్” నివేదిక ప్రకారం ఎంత అప్పు తీసుకున్నారు? ఎంత ఖర్చు పెట్టారు? ప్రెస్ మీట్ పెట్టి లెక్కలు చెప్పండి అంటే చెప్పకుండా పవన్ కళ్యాణ్ని తిట్టడమే పనిగా పెట్టుకుని వ్యక్తిగతంగా విమర్శిస్తారా? మీరు మంత్రులు కాదు కంత్రిలు! ఇంకొకసారి జనసేన పార్టీ పైన కానీ పవన్ కళ్యాణ్పైన కానీ అనవసరంగా కానీ, వ్యక్తిగతంగా కానీ విమర్శిస్తే చొక్కాలు ఊడదీసి కొడతాం కబాడ్దార్! అని వాలంటీర్లను, వైసిపి మంత్రులు ఎమ్మెల్యేలు నాయకులను, మహిళా కమిషన్ చైర్మన్ వాసిరెడ్డి పద్మను మేము కళ్యాణదుర్గం నియోజకవర్గం జనసేన పార్టీ తరపున హెచ్చరిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ అనంతపురం జిల్లా సంయుక్త కార్యదర్శి బాల్యం రాజేష్, బ్రహ్మసముద్రం మండలం జనసేన పార్టీ కార్యదర్శులు రాయుడు, కళ్యాణదుర్గం జనసేన పార్టీ నాయకులు వంశి, కుందుర్పి మండల అధ్యక్షులు జయకృష్ణ, శెట్టూరు మండల నాయకులు కాంత్ రాజు, జిల్లా జనసేన వీర మహిళ షేక్ తార, విట్లంపల్లి ముక్కన్న పాలొన్నారు.

## అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిని శిక్షించాలి



**సత్తెనపల్లి (జనస్వరం) :** జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ మీద, వారి కుటుంబ సభ్యుల మీద అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని జనసేన నాయకులు మండిపడ్డారు. వారు మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో వైఎస్ఆర్సిపి పార్టీకి చెందిన కొంతమంది కార్యకర్తలు సోషల్ మీడియాలో చేసినటువంటి అనుచిత వ్యాఖ్యలపై జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో పోలీస్ స్టేషన్ వెళ్లి కేసులు పెట్టాలని జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు నిర్ణయించారు. సత్తెనపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఆధ్వర్యంలో పట్టణ పోలీస్ స్టేషన్కు వెళ్లి పట్టణ సిఐ అయిన శోభన్ బాబుకి కంప్లైంట్ ను చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి తిరుమల శెట్టి మల్లేశ్వరి, సోమిశెట్టి సుబ్రహ్మణ్యం, రాజు పాలెం మండలం ఉపాధ్యక్షులు పసుపులేటి వెంకటస్వామి, అంచులు అనేష్, శులం రాజ్యలక్ష్మి సిరిగిరి మణికంత, కేదారి రమేష్,బత్తిన సుబ్బారావు, రామాంజనేయులు, అంకాల డేవిడ్, తిరుమల శెట్టి సాంబశివరావు, ఎలిశెట్టి రాంగోపాల్, కుడితిరి సిసింద్రీ, పాపిశెట్టి రవికుమార్, పోతంశెట్టి వెంకటేష్, సాగర్. పాల్గొన్నారు.

## తిరుపతిలో ఘనంగా “జనంతో జనసేన”



**తిరుపతి (జనస్వరం) :** స్థానిక 33వ వార్డు సాయిబాబా గుడి, అబ్బన్న కాలనీ పరిసర ప్రాంతాల లో మంగళవారం కొనసాగిన జనంతో జనసేన, ప్రతి ఇంటి లో సమస్యలను వెల్లడించిన స్థానికులు, ఈసారి కచ్చితంగా పవన్ కళ్యాణ్ను గెలిపించుకుంటామని ప్రజలు జనసేన నాయకులకు హామీ ఇవ్వడమే కాకుం డా మన పార్టీ గుర్తు గాజు గ్లాసు అని జనసేన నాయకులకు స్థానిక మహిళలు చెప్పడం విశేషం. ఈ కార్యక్రమం మధుబాబు, బాలాజీ, ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, కిరణ్ రాయల్, రాజారెడ్డి, వీరమహిళలు, జనసేన ముఖ్య నేతలు, జనసైనికులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

# పెంచిన ట్రూ అప్ చార్జీలను వెంటనే తగ్గించాలి



**గజపతినగరం (జనస్వరం) :** జనసేన పార్టీ గజపతినగరం నియోజకవర్గం నాయకులు మర్రాపు సురేష్, కరెంటు చార్జీలు పెంచుతూ, అసలే వేసవి కాలంలో విద్యుత్ వినియోగం ఎక్కువగా ఉంటుంది, అటువంటి సమయంలో విద్యుత్ చార్జీలను పెంచడం వలన వైసీపీ ప్రభుత్వం ప్రజల పైన మోయలేని పెనుబారం మోపుతున్నారని జనసేన పార్టీ గజపతినగరం నియోజకవర్గం నాయకులు మర్రాపు సురేష్ ఆవేదన వ్యక్తం చేశారు. గజపతినగరం నాలుగు రోడ్ల జంక్షన్లో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం ఏర్పాటుచేసి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా మర్రాపు సురేష్ మాట్లాడుతూ జగన్ రెడ్డి తన పాదయాత్ర సమయంలో కరెంటు చార్జీలు తాము అధికారంలోకి వస్తే కరెంటు చార్జీలు పెంచబోమని ప్రతి ఊరు తిరిగి చెప్పిన జగన్ మాట తప్పి అధికారంలోకి వచ్చిన వెంటనే, కరెంటు చార్జీలు పెంచి ప్రజల నడ్డి విరుస్తున్న జగన్ రెడ్డి ప్రభుత్వం మళ్ళీ మళ్ళీ విద్యుత్ చార్జీలు పెంచడం దుర్మార్గమైన చర్య అన్నారు. సంక్షేమ పథకాలు ఇస్తున్నామని చెప్పి ఒక రూపాయి ప్రజలకు ఇచ్చి పది రూపాయలు ప్రజల పైన పన్నుల భారం వేస్తున్నారని మండిపడ్డారు. జగన్ తీరు వలన నిత్యవసరలన్నీ పెరిగిపోయాయి సామాన్య ప్రజలు బ్రతుకు భారంగా మారుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలు ఉపసంహరించుకోకపోతే రాబోయే రోజుల్లో జనసేన పార్టీ తరుపున ఇంకా భారీ ఎత్తున నిరసన కార్యక్రమం చేపడతామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అడద మోహన్ రావు, డా.మిడతాన రవి కుమార్, బాలు, మండల నాయకులు పండు, ఆదినారాయణ, మహేష్, శ్రీను, ప్రశాంత్, బాలకృష్ణ, శంకర్, సురేష్ రెడ్డి జనసైనికులు పాల్గొన్నారు.

## వైసీపీ చెబుతున్న సమగ్ర భూ సర్వే దేని కోసం..

**పార్వతిపురం (జనస్వరం) :** బలిజిపేట మండలం, గలవిల్లి గ్రామంలో, ఇంత వరకు భూ సర్వే జరగలేదు? అలాగే కొంతమంది రైతులకి పాస్ బుక్ లు అయితే ఉన్నాయి గాని ఆ భూమి ఎక్కడుందో కూడా తెలియదు? ఆ గ్రామంలోని రైతులు ప్రభుత్వ కార్యాలయానికి వెళ్తే, ఏ పని చేయాలన్నా స్థానిక వైసీపీ లీడర్ మావిడి శ్రీకాంత్ని వెళ్లి కలవండి అని చెప్తున్నారు ఇది ఎంతవరకు కరెక్ట్? కొంతమంది ప్రభుత్వాధికారులు రైతుల ద్వారా లంచాలు తీసుకున్నారు. కానీ ఇంతవరకు వాళ్ళకి ఏ పని చేయలేదు? ఇదే విషయం మీద జనసేన పార్టీ ఆధ్వర్యంలో, స్థానిక రైతులతో ఎమ్మార్వో కలవడం జరిగింది? ఆర్టీఐ యాక్ట్ ప్రకారం, ఆ గ్రామంలో వెంటనే సమగ్ర భూ సర్వే చేయాలి, పాసుబుక్కులోన రైతులకి వెంటనే ఆ భూమి అప్పజెప్పాలి, ఆ గ్రామంలో ప్రభుత్వ భూమి ఎంత ఉంది? ఇనాం భూములు ఎంత ఉన్నాయి? ఈ భూములు ఎవరెవరి దగ్గర ఉన్నాయి మొత్తం వివరాలు చెప్పాలి? ప్రభుత్వ అధికారులు తమ విధులు సక్రమంగా నిర్వహించాలని చెప్పి, ఎమ్మార్వోని కోరారు. ఆయన సానుకూలంగా స్పందించి, వెంటనే స్థానిక విఆర్ఓని పిలిచి మందలించి, రైతులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కార్యనిర్వాహణ అధ్యక్షుడు బాబు పాలూరి, పార్వతీపురం నియోజకవర్గ నాయకులు అక్కివరపు మోహన్ రావు, బలిజిపేట మండల అధ్యక్షుడు బొంకురు పోలినాయుడు, తెర్లాం మండల అధ్యక్షుడు మరడాన రవి, బలిజిపేట మండల నాయకులు, పరుచూరి వెంకట రమణ, నారాయణపురం జనార్ధన్ నాయుడు, నారాయణ పురం శివ మామిడి మార్కండేయులు, బొబ్బిలి నియోజకవర్గం నాయకులు సీమల సతీష్, కనకాల శ్యామ్ అల్లు రమేష్, పార్వతీపురం జిల్లా నాయకులు, స్వామి నాయుడు గంటేడ, రఘు మండల అప్పలనాయుడు, నారాయణపురం ఆదినారాయణ, జనసైనికులు పాల్గొన్నారు.



## పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలపై వాలంటీర్లకు సవాల్

### జనసేన నాయకులు



**నార్పల (జనస్వరం) :** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఏలూరు సభలో వాలంటీర్ల ఉద్దేశించి మాట్లాడిన మాటలను వక్రీకరించి కొందరు పెయిడ్ మీడియా, అధికార పార్టీ నాయకులు విష ప్రచారం చేస్తూ వాలంటీర్లను రెచ్చగొట్టి, పవన్ కళ్యాణ్పై అసత్య ప్రచారం చేయిస్తున్నారు. పవన్ కళ్యాణ్ సభలో ఏమి మాట్లాడారో కూడా కనీస అవగాహన వాలంటీర్లు కు లేదన్నారు. కొందరు గుమ్మడి కాయల దొంగలు అంటే వాలంటీర్లందరు భుజాలు తడుముకుంటున్నారు ఎందుకో అని ప్రశ్నించారు. తప్పు చేసిన చేస్తున్న వాలంటీర్ల గురించి మాత్రమే కళ్యాణ్ మాట్లాడారు అంతేగాని రాష్ట్రంలో వున్న అందరిని తప్పుబట్టలేదన్న విషయాన్ని వాలంటీర్లు గమనించాలన్నారు. గ్రామ, వార్డ్, వాలంటీర్లు సేకరిస్తున్న సమాచారాన్ని సంఘ విద్రోహకశక్తులకు వైసీపీకి చెందిన అగ్రనాయకులు కొందరు అందించడం వళ్ళ మహిళలపై దాడులు జరుగుతున్నాయని కేంద్ర నిఘావర్గాలు నన్ను హెచ్చరించాయని మాత్రమే పవన్ కళ్యాణ్ సభలో అన్నారని, ఈ మాటలని వైసీపీ అనుకూల మీడియా, నాయకులూ వక్రీకరించి వాలంటీర్లు ను రెచ్చ గొట్టి, పవన్ కళ్యాణ్పై వ్యతిరేక నినాదాలు, ర్యాలీలు చేయిస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నారని మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వానికి, నాయకులకి నిజంగా మహిళలపై చిత్తశుద్ధి ఉంటే పవన్ కళ్యాణ్ సభలో అడిగిన ప్రశ్నలకి సమాధాన చెప్పలని డిమాండ్ చేసారు. దాదాపు 30 వేలమంది మహిళలు అదృశ్యంపై ఆరోపణలలో నిజం లేకుంటే మీ దగ్గరున్న సమాచారాన్ని బయట పెట్టాలన్నారు. రాష్ట్ర హోమ్ మంత్రి ఈ విషయంపై స్పందించక పోవడంతో పాటు పవన్ చేసిన ఆరోపణల్ని తప్పుదోవ పట్టించడానికి వాలంటీర్లను రెచ్చగొట్టడం సిగ్గు చేటన్నారు. ఆంధ్రప్రదేశ్లో 420 నాయకుడు ఎవరో ప్రజలకు తెలుసని, చేతగాని పరిపాలన సాగిస్తున్న వైసీపీ ప్రభుత్వానికి పాడికట్టే రోజులు ముందున్నాయని విషయాన్నీ మర్చిపోవద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు గంజికుంట రామకృష్ణ, తుపాకుల భాస్కర్, షేక్ రహంతుల్లా, వినోదం నారాయణ స్వామి, పొన్నతోట రామయ్య, వినోదం లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## పవన్ దిష్టిబొమ్మ దగ్ధంతో మైల పడిన ప్రదేశాన్ని పాలతో శుద్ధి చేసిన గుంతకల్ జనసేన శ్రేణులు



**గుంతకల్ (జనస్వరం) :** పట్టణ జనసేన పార్టీ ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి వాసగిరి మణికంఠ పిలుపు మేరకు పట్టణ అధ్యక్షుడు బండి శేఖర్ అధ్యక్షతన ప్రభుత్వ నిరంకుశ వైఖరిని నిరసిస్తూ పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మ దగ్ధంతో మైల పడిన ప్రదేశాన్ని పాలాభిషేకంతో శుద్ధి చేశారు. ఈ సందర్భంగా వాసగిరి మణికంఠ మాట్లాడుతూ కూల్చివేతల ప్రభుత్వం మరొక్కసారి అమానుషానికి ఒడిగట్టిందని. అమాయకులైన వాలంటీర్లను భయపెట్టి పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలకు వక్రభాషాలు చెబుతూ గుంతకల్ పట్టణం అజంతా సర్కిల్లో పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మను దగ్ధం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, వాలంటీర్ల పేరుతో యువత జీవితాలు నాశనం చేస్తున్న వైసిపి ప్రభుత్వం 5000 వేతనం ఇచ్చి వెట్టి చాకిరి చేయించుకుంటుంది. నాలుగేళ్లుగా ఉద్యోగాలు కల్పించకుండా ఐదు వేల జీవితానికి ఊడిగం చేయిస్తూ బ్రతుకులు నాశనం చేసింది ఎవరని ప్రశ్నించారు, వాలంటీర్ అని మధ్యపెట్టి ప్రభుత్వం ఉద్యోగాల ఉసేత్తకుండా మీ వయస్సు అర్హత లో నాలుగేళ్లు నాశనం చేసి అర్హత లేకుండా చేసింది ఎవరు?, మీ జీవితాలు ఎదిగే అవకాశాలు లేకుండా చేసే 5,000 దగ్గరే ఉంచింది ఎవరు?, వాలంటీర్ వ్యవస్థతో వాలంటీర్ల జీవితాలు మారలేదు వారిని అడ్డం పెట్టుకొని వైసీపీ నాయకులు బాగుపడుతున్నారు అనేది వాస్తవం కాదా, వైసీపీ సభలు సమావేశాలకు ప్రజల్ని తీసుకొచ్చే బాధ్యత మీపై వేశారా లేదా, మీ ప్రాంతాల్లో ప్రజలను మీ చేతే భయపెట్టిస్తున్నారా లేదా గ్రామ వాలంటీర్లు, మీ జీవితాలు అభివృద్ధి లేకుండా చేస్తున్నది ఈ ప్రభుత్వమే ఆలోచించండి అని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో వీరమహిళలు బండి సంధ్య, బోయ సుజాత, ఈరమ్మ జనసేన పార్టీ గుంతకల్ పట్టణ అధ్యక్షుడు బండి శేఖర్, జిల్లా కార్యక్రమాల నిర్వహణ కమిటీ సభ్యుడు పవర్ శేఖర్, ఎస్. కృష్ణ, గుంతకల్ చిరంజీవి యువత అధ్యక్షుడు పాండు కుమార్, కాపు సంక్షేమ సేన నాయకులు బుర్ర అఖిల్ జనసేన సీనియర్ నాయకులు గాజుల రఘు, పూల ఎర్రి స్వామి, ఆటో రామకృష్ణ, కత్తుల గేర్ అంజి, కసాపురం నాయకులు నంద, వంశీ, రామంజి, సూర్యనారాయణ, మంజునాథ్, అనిల్, అమర్, ఆటో పండు, శివకుమార్, రాజు, మంజు, లారెన్స్, షఫీ, విజయ్, ఎం.రాజు, కే.మంజు తదితరులు పాల్గొన్నారు.

# తప్పుడు ప్రచారం చేసిన వారిని శిక్షించాలని డిమాండ్

**శేరిలింగంపల్లి (జనస్వరం) :** నియోజకవర్గం జనసైనికులు ఆధ్వర్యంలో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గురించి, వారి కుటుంబ సభ్యుల గురించి వ్యక్తిగత దూషణలు, త్రప్పుడు ప్రచారాలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, సైబర్ క్రైమ ఎసిపి శ్రీధర్, ఏసిపి శ్రీనివాస్ రావుకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ ఇంఛార్జ్ డా. మాధవ రెడ్డి మాట్లాడుతూ రాజకీయాలు గౌరవప్రదంగా ఉండాలని, సమాజంలో నిర్మాణాత్మకమైన మార్పులు తీసుకురావాలని, అదేవిధంగా విమర్శలు, సద్విమర్శలు ఉండాలని కోరుకునే వారిలో పవన్ కళ్యాణ్, జనసేన పార్టీ ఎప్పుడు ముందుంటుంది. ఆ ఉద్దేశంతోనే నాలాంటి యువకులకు సైతం పార్టీలో తగిన ప్రాధాన్యం ఇచ్చి అవకాశాలను కల్పిస్తుందని తెలిపారు. అయితే పవన్ కళ్యాణ్ రాష్ట్ర ప్రభుత్వాలపై కావచ్చు, కేంద్ర ప్రభుత్వాలపై కావచ్చు వ్యవస్థాపరంగా, చేయాల్సిన సంస్కరణలపరంగా, సామాన్య ప్రజానీకానికి అందాల్సిన పథకాల పరంగా ఒక బాధ్యతాయుతమైన ప్రతిపక్ష నాయకుడిగా తన పాత్రను పోషిస్తూ, ఎప్పటికప్పుడు ప్రభుత్వాలకు ప్రతిపక్ష నాయకుడు అనే బాధ్యతతో ప్రభుత్వాన్ని సకారాత్మకమైన దిశలో విమర్శలు చేస్తూ ఉన్నారు. అయితే వైసీపీ అధినాయకుడు వైఎస్ జగన్ మొదలు వైసీపీలోని సాధారణ కార్యకర్త వరకు పవన్



కళ్యాణ్ వ్యక్తిత్వం పట్ల, వారి కుటుంబ సభ్యుల పట్ల వాడుతున్న భాషా, అసభ్య పదజాలాన్ని చూస్తున్నట్లయితే, సాధారణంగా రాజకీయాలపై మక్కువ ఉండి, రాజకీయాల్లోకి వచ్చిన సాధారణ యువత ఆసక్తిని తగ్గించేలా ఉన్నాయన్న ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా వైసీపీ అగ్రనాయకత్వం చేస్తున్న కామెంట్లు వాడుతున్న అసభ్య పదజాలం నిజంగా అభ్యంతరకరమని, అయితే వారిపై చర్యలు తీసుకోవడంలో పోలీసు వ్యవస్థ నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడం, సాధారణ కార్యకర్తలు సైతం, అదే భాష అదే అసభ్య పదజాలంకు ఆకర్షితులై తప్పుదోవ పడుతున్నారు. దీని కారణంగా పవన్ కళ్యాణ్ కోరుకున్న సామాజిక మార్పు సాధ్యం కాకపోవచ్చు అని దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. వాస్తవానికి నిజం గడప దాటే లోగా, అబద్ధం ఊరంతా తిరిగి వస్తున్నట్లుగా పదే పదే ఒకే విషయాన్ని ప్రచారం చేసి, అబద్ధాన్ని నిజంగా ప్రచారం చేసి ప్రజలను తప్పుదోవ పట్టించడం వైసీపీ నాయకులకు వెన్నెతో పెట్టినట్లుగా అభివర్ణించారు. వైసీపీ అగ్రనాయకత్వం, అధికారుల భాష సైతం ఆక్షేపనీయంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇవన్నీ ఒక ఎత్తు అయితే ఈ మధ్యకాలంలో సామాజిక మాధ్యమాల వేదికగా పవన్ కళ్యాణ్ వ్యక్తిత్వాన్ని, వారి కుటుంబ సభ్యుల గౌరవ మర్యాదలకు భంగం కలిగించేలా పోస్టులను పెడుతూ హైదరాబాద్ కేంద్రంగా, కొన్ని సోషలిస్ట్ మీడియా హ్యాండిల్స్ ద్వారా, కొన్ని ఫేక్ ఐడి ల పేరు మీద తప్పుడు ప్రచారం చేస్తున్నారు. వెంటనే ఆయా సోషల్ మీడియా హ్యాండిల్ అడ్మిన్లను గుర్తించి, గుర్తించిన పేజీలను నిషేధించి, ఆయా అడ్మిన్లపై కఠిన చర్యలు తీసుకోవాలని జనసేన పార్టీ డిమాండ్ చేస్తుంది. ఇటువంటి తప్పుడు ప్రచారాలకు దూరంగా ఉండేలా సామాన్య ప్రజానీకాన్ని, యువతను దూరంగా ఉండేలా చర్యలు తీసుకోవాల్సిన నైతిక బాధ్యత పోలీసులపై ఉన్నదని హితవు పలికారు. లేని ఎడల రానున్న రోజుల్లో రెండు తెలుగు రాష్ట్రాల గవర్నర్‌కి, రాష్ట్రపతికి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ శేరిలింగంపల్లి నాయకులు బి.అరుణ్ కుమార్, కళ్యాణ్ చక్రవర్తి, దాక్షాయిని, హనుమంతు నాయక్, సందీప్, ఉపేందర్, నరేష్, ప్రవీణ్, అక్బర్, దుర్గ ప్రసాద్ మరియు ఇతర జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

# వ్యక్తిగత జీవితంపైన విమర్శలు చేసేవారిని శిక్షించాలి

**తెలంగాణ (జనస్వరం) :** జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్, వారి కుటుంబ సభ్యులపై ట్విట్టర్, సోషల్ మీడియాలో హైదరాబాద్‌ను కేంద్రంగా చేసుకొని వ్యక్తిగత జీవితంపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జనసేన నాయకులు డిమాండ్ చేశారు. కూకట్‌పల్లి కేపిహెచ్‌బి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ కమిటీ సెక్రటరీ మండలి దయాకర్, కూకట్పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్, వేమూరి మహేష్, వెంకటేశ్వరరావు, సాలాది శంకర్, కలిగి నీడి ప్రసాద్, రెడ్డి సత్యనారాయణ, వెంకట్, కృష్ణారావు, మణికంఠ, కేశవ తదితరులు పాల్గొన్నారు.



# ఇళ్ల పట్టాల అవినీతి గురించి శ్వేత పత్రం విడుదల చేయగలరా ?

**నెల్లూరు (జనస్వరం) :** కోవూరు పేదల ఇళ్ల పట్టాల విషయంలో జరిగిన అవినీతి గురించి శ్వేత పత్రం విడుదల చేయగలరా.. అంటూ జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, బుచ్చి మండల ఇంచార్జ్ మాధవ ఆధ్వర్యంలో జనసేన పార్టీ ఎమ్మార్వో కార్యాలయంలో ఫిర్యాదు చేశారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఏదో వ్యామోహం ఆస్తిపాస్తులు కూడా పోగొట్టుకున్నారని స్థానికులు ప్రసన్న గురించి మాట్లాడుకుంటుంటే విన్నాను,గురువింద కింద నలుపు తనకి తెలియదు అంట. పాపం నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి చాలా మంచివారు, సాధించిన ఘన చరిత్ర అంతా మట్టిపాలు చేస్తున్నారు మీరు. పెద్దాయన అందరికీ మేలు చేసినట్లు సమాచారం మీరు చుట్టు పక్కన ఉన్న వారి చేతిలో కీలుబొమ్మగా వ్యవహరిస్తున్నారని సమాచారం. మీ చుట్టూ ఉన్న ఒకరిద్దరు వెనుకబడిన తరగతులకు చెందిన వారికి తప్ప మరెవరికి ఏమి మీరు చేసింది లేదు.. బీసీ ఎస్సీ ఎస్టీలకు ప్రభుత్వం చేసిదేమీ లేదు పార్టీ తరపున ఆయా సెల్ లో మీరు అధ్యక్షులుగా నియమించిన నాయకులను అడగండి. గతంలో వాహనాలు, చిన్న తరహా పరిశ్రమల కైతే ఏమి ప్రభుత్వం కొంత లోన్లు ఇచ్చి కొంత సబ్సిడీ కూడా ఇచ్చేది ఈ నాలుగు సంవత్సరాల కాలంలో ఎస్సీ బీసీ ఎస్టీ తరపున ఒక్క రూపాయి కూడా అందిన పరిస్థితి లేదు. ఏ ముఖం పెట్టుకొని మేము మళ్ళీ ప్రజల్లోకి వెళ్లి ఓట్లు అడగాలని లబోదిబోమంటున్నారు. సిగ్గు లేకుండా మళ్లీ వారి గురించి మాట్లాడుతున్నారు, మీ చుట్టుపక్కల ఉన్న అదే పెత్తందారులకు తప్పిస్తే నియోజకవర్గంలో



ఎవరూ లబ్ధి పొందినది లేదు. ఎంతో ఇబ్బందులు పడుతున్న ఆయా వర్గాలను ఉద్ధరించినట్లు ప్రగల్బాలు పలకవద్దు. పేదలకు ఎమ్మెల్యే పంచిన ఇళ్లపట్టాలని వెనక్కి ఎందుకు తీసుకున్నారు. కంటోన్మెంట్ వివిధ కారణాల వలన క్యాన్సిల్ చేసిన ప్లాట్లు గల వివిధ కారణాలు ఏమిటో తెలుపగలరు ..? అప్లై చేయని వారికి ఇళ్ల స్థలాల పట్టాలు ఎలా వచ్చాయి. కేటాయించిన ఇళ్ల స్థలాల్లో బాధితులు వెళ్లి చూస్తే వేరొకరు ఇల్లు కట్టుకునే పరిస్థితి. కేవలం పేదలకు చెందాల్సిన ఇళ్ల విషయంలో భారీ అవినీతి జరిగింది. బుచ్చిరెడ్డిపాలెంలో దాదాపు 2500 ప్లాట్లు పంచగా 700 ప్లాట్లు అర్హులకు అందలేదు. ఎమ్మెల్యే అనుచరులు తప్ప పెద్దగా పేదలు ఎవరికి అందలేదని గట్టి సమాచారం, ఇల్లు లేని ఇవ్వాల్సిన స్థలాలు వేరొక స్థలం ఉండగా ఎలా ఇచ్చారు తెలుపగలరు. ఎకరా 35 లక్షల పైన ప్రభుత్వం కొనుగోలు చేసిన ఈ స్థలాలు పేదలకు ఉపయోగపడినవా..? అని అన్నారు. ఈ కార్యక్రమంలో గునుకుల కిషోర్, మాధవ్ తో పాటు షారు, సాయి, ఖాసిఫ్, షాజహాన్ మౌనిష్, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ మాటల్ని వక్రీకరించిన వైసీపీ నాయకులను హెచ్చరిక

**విశాఖపట్నం (జనస్వరం) :** పెందుర్తి నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు వబ్బిన జనార్ధన్ శ్రీకాంత్ జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ మాటలను వక్రీకరించడానికి తీవ్రంగా ఖండించారు, నిజాయితీగా ప్రజలకు సేవ చేయాలి అనే ఉద్దేశంతో పనిచేస్తున్న ప్రతి ఒక్కరికి జనసేన పార్టీ పవన్ కళ్యాణ్ అండగా ఉంటారని, కొంతమంది వాలంటరీస్ వల్ల ప్రజలు డేటా వైసీపీ గుండా నాయకులకు చేరి ఈరోజు రాష్ట్రంలో ఎప్పుడు లేని విధంగా మహిళలు అదృశ్యం అవ్వడాన్ని జనసేన పార్టీ ఖండిస్తున్నామని, ఈ మాటలను వక్రీకరించి వాలంటరీలను భయపెట్టి పవన్ కళ్యాణ్‌పై కేసులు



పెట్టనాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని కనీసం పవన్ కళ్యాణ్ ఏం మాట్లాడారో కూడా ఆ వాలంటరీలు చూడలేదని, ఈ వైఎస్ఆర్సిపి నాయకులు గతంలో దాడిశెట్టి రాజా, అంబటి రాంబాబు, విజయసాయిరెడ్డి వాలంటరీలను చులకనగా మాట్లాడిన ఆరోజు స్పందించిన వాలంటరీలు ఈరోజు వైసీపీ నాయకుల వెనకాతల ఉండి వాలంటరీలపై ఒత్తిడి తీసుకొని వచ్చి జనసేన పార్టీ పై వ్యతిరేకంగా చర్యలు చేపడుతున్నారని, ఎవరైతే నిజాయితీగా, విలువైన సమయాన్ని కేటాయించి ప్రజలకు సేవ చేస్తున్నారో వారందరికీ జనసేన పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని మీరు ఎవరికీ భయపడనవసరం లేదని ముఖ్యంగా మీపై పెత్తనం చెలాఇస్తున్న గ్రామ సింహాలు అదే కన్వీనర్లు, వైసీపీ నాయకులు పద్ధతి మార్చుకోకపోతే మీ తోకలు తప్పకుండా కట్ చేస్తావని హెచ్చరించారు.

# పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం



**మదనపల్లి (జనస్వరం) :** పట్టణంలో పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మ దహనం చేసిన ప్రదేశంలోనే పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన జనసైనికులు, వీర మహిళలు. వైసిపి ముసుగులో అరాచకం చేస్తున్న కిరాయి మోకాలకు సరైన బుద్ధి చెప్పిన మదనపల్లి జనసైనికులు, జనసేన నాయకులు, వీర మహిళలు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు, జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి దారం అనిత దారం హరి ప్రసాద్, వీర మహిళలు చంద్రకళ స్వాతి హరిహరన్, జనసేనాని టీం అధ్యక్షులు గుమ్మిశెట్టి గోపాలకృష్ణ, జల్లు రమణారెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి ,వినయ్ కుమార్ రెడ్డి, బీసీ నాయకుడు వెంకటేష్ యాదవ్, అశ్వత్, రమాదవ, సాగర్, మధు రాజా, రవి, కిరణ్ కుమార్ గిరి వర్ధన్, అపోలో వెంకటేష్ నాయక్, జయ శంకర, రాజారాం రఘుకుమార్, ప్రసాద్ బాబు, నన్నే ఖాన్ జయచంద్ర, హర్షవర్ధన్, ఆకుల శంకర, నారదాసు శ్రీకాంత్, చరణ్ కుమార్ పాల్గొన కుమార్ శ్రీనివాసులు, రెడ్డి కుమార్, షారుక్ ఖాన్, పఠాన్ బాబ్జాన్ జనసైనికులు పాల్గొన్నారు.

# పాలాభిషేకం చేస్తే అరెస్టులా ? : ధనుంజయ్



**పామిడి (జనస్వరం) :** జనసేన నాయకుడు పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మలు దహనం చేస్తుంటే అడ్డుపడని పోలీసులు మా నాయకుడిని ప్రజల మధ్యన కించపరుస్తూ మాట్లాడుతుంటే అడ్డు చెప్పని పోలీసు వ్యవస్థ. మా నాయకుడిని అగౌరపరుస్తుంటే ఆ బాధను భరించక మా అధ్యక్షుల వారికి పాలాభిషేకం చేద్దామంటే కూడా పోలీసు వారి నిర్బంధం చేయడం ఏంటని మండల అధ్యక్షులు ధనుంజయ్ ధ్వజమెత్తారు. పాపం పోలీసు వారు కూడా పైనుంచి వస్తున్నటువంటి ఒత్తిడిని తట్టుకోలేక ఇలా ప్రతి చోట మమ్ములను అడ్డుకుంటున్నారు. అరెస్టులు చేస్తున్నారు. పాలాభిషేకం చేయడమే నేటి సమాజంలో నేరం అన్నట్టు అరెస్టులు చేస్తున్నారు.. జగన్మోహన్ రెడ్డి మీరు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇలాంటి వాటి అన్నిటిని ఖండించి అధికారంలోకి వచ్చాక అంతకుమించి అధికార బలాన్ని ఉపయోగించి అణిచివేయాలని చూస్తున్నారు. ఇది ఎల్లకాలం సాగదని ఇక కొద్ది రోజుల్లో ప్రభుత్వాలు మారిపోతున్నాయని, పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడబోతోందని హెచ్చరించారు.

# అప్పలస్వామి ఆధ్వర్యంలో జనసేన ప్రజా చైతన్య యాత్ర

**బొబ్బిలి (జనస్వరం) :** జనసేన ప్రజా చైతన్య యాత్రలో భాగంగా బొబ్బిలి నియోజకవర్గం ఇన్చార్జ్ గిరడ అప్పలస్వామి ఆధ్వర్యంలో 32వ రోజు రామభద్రపురం మండలం అరికితోట గ్రామంలో నిర్వహించారు. ఎస్సి కాలనీలో గ్రామ జనసైనికుల ఆహ్వానం మేరకు ఇంటింటా పర్యటించి సమస్యలు తెలుసుకుని వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఇందులో ఉల్లి సంతోష్, గౌరీ శంకర్, అచ్యుత, రవి, విజయ, రామభద్రపురం, బొబ్బిలి జనసైనికులు పాల్గొన్నారు.



## ప్రజా సంక్షేమమే జనసేన లక్ష్యం : కందుల నాగరాజు



**విశాఖపట్నం (జనస్వరం) :** ప్రజా క్షేమమే జనసేన లక్ష్యమని విశాఖ దక్షిణ నియోజకవర్గం జనసేన నాయకులు, 32వ వార్డు కార్పోరేటర్ డాక్టర్ కందుల నాగరాజు అన్నారు. ఆయన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పవనన్న ప్రజా బాట కార్యక్రమం గురువారానికి 75వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలో ఆయన పర్యటించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 33వ వార్డు అమ్మవారి వీధిలో పుష్పవతి అయిన అమ్మాయి షర్మిలకు పట్టుబట్టలు, వెండి పట్టీలను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎక్కడ ఎవరికి ఏ సమస్య వచ్చినా అక్కడివారికి తన సహాయాన్ని అందించేందుకు తను ఎప్పుడు సిద్ధంగా ఉంటానని తెలియజేశారు. ప్రజల కోసమే తాను పని చేస్తున్నట్లు చెప్పారు. పార్టీ ఆదేశాల మేరకు నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. ఎటువంటి ఒత్తిళ్లకు గురికాకుండా తాను చేయాలనుకున్న మంచి పనులను నిర్వహిస్తునే ఉన్నట్లు పేర్కొన్నారు. తన పట్ల నియోజకవర్గ ప్రజలు చూపిస్తున్న అభిమానానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. ప్రజలలో చైతన్య వస్తుందని, ఎవరు తమకు మేలు చేస్తారనే విషయాన్ని గ్రహిస్తున్నారని అన్నారు. ప్రజలలో మార్పు వస్తే అది అధికార మార్పునకు శ్రీకారం చుడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు తిరుపతి నాయుడు, ప్రశాంతి, హేమ, దుర్గ, కుమారి, జనసేన యువ నాయకులు కందుల కేదార్నాథ్, కందుల బద్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## టీం రాజకీయం ఆధ్వర్యంలో జనసేన ప్రస్థానం కరపత్రం విడుదల

**విశాఖపట్నం (జనస్వరం) :** టీం రాజకీయం ఆధ్వర్యంలో జనసేన పార్టీ నాలుగు సంవత్సరాలలో చేసిన కార్యక్రమాలను ముద్రించి వారాహి యాత్రలో సామాన్య ప్రజలకు పంచనున్నారు. విశాఖపట్నం ఉత్తరాంధ్ర జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి తమ్మిరెడ్డి శివశంకర్ కరపత్రాన్ని విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని చేస్తున్న టీం రాజకీయం వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గత నాలుగు సంవత్సరాలలో జనసేన ప్రభుత్వం చేసిన కార్యక్రమాలను, పోరాటాలను జనసేనాని సహాయాలను చక్కగా వివరించారన్నారు. పవన్ కళ్యాణ్ ఆశయాలను, సిద్దాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తున్నందుకు ఆనందంగా ఉందన్నారు. విశాఖ ఫ్లోర్ లీడర్, 33వ వార్డు కార్పొరేటర్ భీశెట్టి వసంతలక్ష్మి మాట్లాడుతూ ఇంతటి మంచి కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తున్నందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. కరపత్రాల ద్వారా జనసేనపార్టీ చేసిన పోరాటాలను సామాన్యులకు తెలియజేయడం కోసం కృషి చేస్తున్న0దుకు టీం కు కృతజ్ఞతలు తెలిపారు. విశాఖ పశ్చిమ నియోజకవర్గ నాయకులు పీలా రామకృష్ణ మాట్లాడుతూ పార్టీ సిద్దాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తున్నందుకు టీం రాజకీయంకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, వీరమహిళలు, జనసైనికులు పాల్గొన్నారు.



## పవన్ కళ్యాణ్ దిష్టి బొమ్మను దగ్ధం చేస్తే.. పసుపునీళ్లతో శుభ్రం చేసిన జనసైనికులు

**- ఖైదీ దిష్టి బొమ్మ దగ్ధం చేశాం అంతే..**

**- జనసేన పార్టీ రాయల దక్షిణ కోస్తా సంయుక్త పార్లమెంటు సమన్వయ కర్త డాక్టర్ మైఫోర్స్ మహేష్**



**మదనపల్లి (జనస్వరం) :** పవన్ కళ్యాణ్ దిష్టి బొమ్మ దగ్ధం చేసిన వారిపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో పవన్ కళ్యాణ్ దిష్టి బొమ్మ దగ్ధం చేస్తున్న చోటే సీఎం జగన్ దిష్టి బొమ్మ దగ్ధం చేసి తీరుతామని జనసేన పార్టీ రాయల దక్షిణ కోస్తా సంయుక్త పార్లమెంటు సమన్వయ కర్త డాక్టర్ మైఫోర్స్ మహేష్ ప్రకటించారు. గురువారం జనసేన పార్టీ ఆద్వర్యంలో సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట పవన్ కళ్యాణ్ దిష్టి బొమ్మ దగ్ధం చేసిన చోట పసుపు నీటితో శుద్ధి చేసారు. ఈ సందర్భంగా పోలీసులకు జనసేన పార్టీ నాయకుల మధ్య తీవ్ర ఉద్రిక్తత ఏర్పడింది. మదనపల్లె వన్ టౌన్, టూ టౌన్ సిఐలు మురళీకృష్ణ, మహబూబ్ బాషా ఎస్ఐలు, స్పెషల్ పార్టీ పోలీసులు, ఇంటిలిజెన్స్ పోలీసులు పెద్ద సంఖ్యలో చేరుకున్నారు. మైఫోర్స్ మహేష్ ఆదేశాల మేరకు జనసేన పార్టీ నాయకులు వాటర్ క్యాన్ నిండా పసుపు నీరు తీసుకు రావడంతో పోలీసులు అడ్డుకున్నారు. పసుపు నీరు అని పదే, పదే చెప్పినా పరిశీలించాలని పట్టుపట్టారు. ఈ సందర్భంగా కొంత తోపులాట జరిగింది. రోడ్డుపైన నిరసన వ్యక్తం చేయ కుండా పోలీసులు అడ్డుకుని పక్కకు తోసివేశారు. మైఫోర్స్ మహేష్ మాట్లాడుతూ అధికార వైసిపి వారికి ఒక చట్టం, ప్రతిపక్ష పార్టీలకు ఒక చట్టం అమలు చేస్తూ రాజ్యాంగాన్ని అపహాస్యం చేయడం తగదని, ఖచ్చితంగా వైసిపి వారిపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. వాలంటీర్ల ముసుగులో వైసిపిలో పదవులు వున్న వారు, జడ్పీటీసీ, కౌన్సిలర్లు నాయకులు పవన్ కళ్యాణ్ దిష్టి బొమ్మ దగ్ధం చేశారని, వారిపై కేసులు నమోదు చేయాలన్నారు. సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట జాతీయ రహదారిపై పవన్ కళ్యాణ్ దిష్టి బొమ్మ దగ్ధం చేసిన చోటే దిష్టి బొమ్మ దగ్ధం చేయా లని ప్రయత్నం చేస్తే ఉదయం నుండి పోలీసులు అడ్డుకుని దిష్టి బొమ్మ లాక్కెళ్ళడం శోచనీయమన్నారు. వైసిపి నాయకులు, వాలంటీర్లపై కేసులు నమోదు చేయాలని లేని పక్షంలో సబ్ కలెక్టర్ కార్యా లయం ఎదుట ఇదే చోటు సిఎం జగన్మోహన్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం చేసే వరకు వదిలే ప్రసక్తి లేదని హెచ్చరించారు. వైసిపి నాయకులపై కేసు నమోదు చేయని పక్షంలో కోర్టును ఆశ్రయిస్తామన్నారు. ఉదయం నుండి పోలీసులు చుట్టుముట్టి జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలను అడ్డుకోవడం పోలీసు భయాన్ని తెలియజేస్తోందన్నారు. రాబోయే రోజులో జనసేన పార్టీ అధికారంలోకి ఖాయమన్నారు.

### 10 తలల ఆకారంతో

## జగన్ దిష్టి బొమ్మ దగ్ధం

**శ్రీకాళహస్తి (జనస్వరం) :** జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ దిష్టి బొమ్మను రాష్ట్ర వ్యాప్తంగా వాలంటీర్ల ముసుగులో వైసీపీ కార్యకర్తలు దగ్ధం చెయ్యడాన్ని నిరసిస్తూ శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి వినుత కోటా పట్టణంలోని పెళ్లి మండపం వద్ద జగన్ రెడ్డి దిష్టి బొమ్మను తగ్గం చెయ్యడానికి వెళ్తుండగా పోలీస్ లు ప్రివెంటివ్ అరెస్టు పేరుతో హౌస్ అరెస్టు చేశారు. పవన్ కళ్యాణ్ దిష్టి బొమ్మను దగ్ధం చేయడానికి అనుమతించిన పోలీసులు జనసేన కార్యక్రమానికి ఆటంకాలు పెట్టడం, అడ్డుకోవడం ప్రజాస్వామ్యంలో పోలీసులు ప్రతిపక్ష పార్టీల నిరసన తెలిపే హక్కులను కాలరాయమే. శాంతియుతంగా రాజ్యాంగ బద్దంగా నిరసన తెలపడం పోలీసులు అడ్డుకోవడం హేయమైన చర్య. స్థానిక ఎమ్మెల్యే మధుసూధన్ రెడ్డి బర్త్ డే పార్టీ చేసుకోవడానికి ఇచ్చిన పెర్మిషన్ జన సేన పార్టీ నిరసన తెలపడానికి ఎందుకు ఇవ్వరు. వినుత ఇంటి కాంపౌండ్ లోపలకి పోలీసులు బలవంతంగా వచ్చి పార్టీ కార్యకర్తల ఆధార్కార్డు లు చూపాలని అడగడం వింత పోకడ. పోలీసులు హౌజ్ అరెస్టు చేయడంతో వినుత ఇంటి వద్ద జగన్ రెడ్డి 10 తలలతో రావణాసురుడి ఆకారంలో చేసి దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. పట్టణంలోని పెళ్ళిమండపం వద్దకు నిరసన చెయ్యడానికి చేరుకున్న పార్టీ నాయకులు కొట్టే సాయి ప్రసాద్ ని, జనసైనికులను అక్రమంగా పోలీసులు అరెస్టు చేసి 1 టౌన్ పోలీస్ స్టేషన్‌కి తరలించడానికి వినుత తీవ్రంగా ఖండించారు.



## జనసేన కార్యకర్తలకు రక్షణ కల్పించాలి



**రాజంపేట (జనస్వరం) :** పవన్ కళ్యాణ్‌పైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వాలంటీర్లమని చెప్పుకునే కొంత మంది వైసీపీ గుండాలు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్నారు. వాలంటీర్ వ్యవస్థని తప్పుగా మాట్లాడాడని కొంతమంది వాలంటీర్లమని చెప్పుకుంటున్న వైసీపీ గుండాలు పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మను దహనం చేయడం, ప్రశ్నించే గొంతుకను ప్రజా స్వామ్యాన్ని దహనం చేయడమేనని జనసేన నాయకులు అన్నారు. ఇటీవల కాలంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మను కొంత మంది వైసీపీ గుండాలు దహనం చేసిన కార్యక్రమానికి నిరసనగా అన్నమయ్య జిల్లాలో రాయచోటి అసంబ్లీ ఇంచార్జ హసన్ భాష, జనసేనపార్టీ సీనియర్ నాయకుడు రామ శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాయచోటి పట్టణంలో అంబేద్కర్ చిత్రపటానికి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ నాయకులు హసన్ భాష, రామ శ్రీనివాస్ మాట్లాడుతూ వాలంటీర్ల వ్యవస్థ అనేది పదోవతరగతి చదువుకున్న నిరుద్యోగికి ఉద్యోగమే. పెద్దచదువులు చదువుకున్న వారికి కూడా ఉద్యగమనే గొప్ప ఆశ చూపి నిరుద్యోగంలో ముంచుతూ ఒక పార్టీకి భవిష్యత్తులో మీరే నాయకులు అంటూ నిరుద్యోగతను పెంచుతూ సామాన్యులను తమ కోసం వాడుకుంటూ ప్రభుత్వ వ్యవస్థలని నిర్వీర్యం చేస్తుందని దుయ్యబట్టారు. జానీకాన్ని భయభ్రాంతులకు గురి చేస్తూ ఈ వైసీపీ పాలన సామాన్య ప్రజలను భయాందోళన గురిచేస్తుంది. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అదేవిధంగా రాష్ట్రంలో అన్ని జిల్లాల నుంచి జనసేన కార్యకర్తలకు కూడా వైసీపీ వారి నుండి రక్షణ కావాలని కోరుకుంటూ ప్రజాస్వామ్యాన్ని ప్రజాస్వామ్య బద్దంగా కాపాడాలని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వశివుల్లా, దినేష్, శివ, రెడ్డిశేకర్, సురేష్, శివయ్య, కృష్ణ, ప్రశాంత్, మహేష్, అంజి, చంటి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం ముస్లింల పవిత్ర విద్యాసంస్థలు, మదరసాలను నిర్వీర్యం చేస్తుంది

**నెల్లూరు (జనస్వరం) :** వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మదరసాలకు అవసరమైన నిర్వహణ ఖర్చు ఇవ్వడం లేదని విద్యాసంస్థల నిర్వాహకులు అందులో చదివే విద్యార్థుల తల్లిదండ్రులు జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్‌ని సంప్రదించారు. ఈ విషయమై మదరసాకి వెళ్లి తల్లిదండ్రులతో నిర్వాహకులతో వారు చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ వైసీపీ ప్రభుత్వం ముస్లింలు పవిత్రంగా భావించే మదరసా విద్యాసంస్థలను రెన్యువల్ చేయకపోవడం, వాటి నిర్వహణకు అవసరమైన నిధులు సమకూర్చుక పోవటం దారుణం. రెండు లక్షల రూపాయలతో సంవత్సరం అంతా నెట్టుకొస్తున్న ఈ విద్యాసంస్థలను నిర్లక్ష్యం చేయడం అమానుషం. నెల్లూరు లో దాదాపుగా 300 మంది పైగా విద్యను అభ్యసిస్తున్నారు. 2007లో గవర్నమెంట్ సర్వ శిక్ష అభియాన్ నుంచి సొసైటీ అనుమతులు పొంది నిర్వహిస్తున్న వీరికి వైయస్ఆర్సీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడంలో ఆ విద్యాసంస్థల్ని నిర్వహించడం చాలా కష్టంగా ఉంది. ఎవరి మతం వాళ్ళకి గొప్ప ఇస్లామిక్ ఖురాన్ చదువు వల్ల తమ బిడ్డలు సంస్కారవంతులవుతారని నమ్మి చదివిస్తున్న తల్లిదండ్రులకు నిరాశే ఎదురవుతుంది. ప్రభుత్వం తరపున ఎటువంటి నిధులు సమకూర్చకపోగా మామూలు విద్యాసంస్థల్లో చేర్చుకోమని అధికారులు సెలవిస్తున్నారు. డైకస్ రోడ్డు నందు రిహానా గారు మదరసా



మదీనా మున్వార్ పేరిట దాదాపుగా నాలుగు సంవత్సరాల నుంచి ఆమె సొంత ఖర్చుతోనే నిర్వహిస్తున్నారు. విద్యార్థులు భవితను ఆలోచించి ఉన్నవారిని చదువు పూర్తి చేసే విధంగా ప్రభుత్వం చర్యలు చేపడితే బాగుంటుంది. ఆలోచన లేని ఈ వైసీపీ ప్రభుత్వం చర్యల వలన మదరసా విద్యాసంస్థల్లో చదువుతున్న బిడ్డలు ఇబ్బంది పడుతున్నారు. డైస్ కోడ్ ఇచ్చి స్కూల్ పర్మిషన్లు ఇచ్చిన ప్రభుత్వానికి వారి విద్యను పూర్తి చేయవలసిన బాధ్యత కూడా ఉంది. భారతదేశంలో ఐఐటీ లను మొదటగా ప్రారంభించి ఐఐటీ పితామహుడుగా మనం కీర్తిస్తున్న అప్పటి విద్యా మినిస్టర్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ కూడా మదరసా విధ్యార్ధి. ఆయన చేతుల మీద యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్ కూడా ప్రారంభించిన సంగతి విధితమే. భారతదేశంలో పురాతనంగా కొనసాగుతున్న ఈ విద్యా సమస్యలను యధావిధిగా కొనసాగించేందుకు అధికారులతో మాట్లాడి విద్యార్థులు తల్లిదండ్రులకు, నిర్వహకులకు జనసేన పార్టీ తరపున అండగా నిలబడతాం. వారికి రావాల్సిన నిధులు సమకూర్చే విధంగా లేకపోతే ఏదైనా ఆల్టర్నేట్ చూపే విధంగా అధికారులపై ఒత్తిడి తీసుకొచ్చి వీరికి న్యాయం జరిగేటట్టు చూస్తాం.. అధ్యక్షులు పవన్ కళ్యాణ్ చెప్పినట్లు బడ్జెట్లో 16కోట్ల47 లక్షల కేటాయిస్తే వాటిలో ఏడు శాతం మాత్రమే అంటే కోటి 20 లక్షలు మాత్రమే ముస్లిం లకి ఖర్చు పెట్టాడు జగన్. ముస్లింలకు న్యాయం చేయగలిగే నాయకుడు అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఒక్కడే.. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి షాదీ తోఫా అందకుండా చేశాడు,ముస్లిం సోదరుల రాయతీలు కాని వాళ్ళ బిడ్డలకు ఇస్తున్న స్కాలర్షిప్లు గాని అందని ద్రాక్షనే చేశారు. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ చెప్పినట్లు అన్ని మతాలు, అన్ని కులాలు,అన్ని వర్గాల అభివృద్ధి చెందే విధంగా పరిపాలన సాగాలంటే ప్రజా ప్రభుత్వం జనసేన ప్రభుత్వం అధికారంలోకి రావాల్సిందే. ఈ సారి మా పవన్ కళ్యాణ్‌ని ఆదరించాల్సిందిగా కోరారు.. ఈ కార్యక్రమంలో మదరసా విద్యాసంస్థల నిర్వాహకులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ మాటల్ని వక్రీకరించి వాలంటీర్లను ఉసిగొల్పుతున్న వైసీపీ నాయకులు

**లింగపాలెం (జనస్వరం) :** లింగపాలెం మండలం జనసేన పార్టీ ఆధ్వర్యంలో ధర్మాజిగూడెం బస్టాండ్ సెంటర్‌లో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ చిత్రపటానికి గుమ్మడి కాయతో దిష్టి తీసి పాలాభిషేకం చేసిన జనసేన నాయకులు.. అనంతరం బస్టాండ్ సెంటర్ లోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా లింగపాలెం మండల అధ్యక్షుడు పంది మహేష్ బాబు మాట్లాడుతూ వారాహి విజయ యాత్రలో భాగంగా ఏలూరు బహిరంగ సభలో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ వాలంటీర్ వ్యవస్థలో ఉన్న లోపాలు గురించి చేసిన వ్యాఖ్యలను అధికార పార్టీ నేతలు వక్రీకరించి వాలంటీర్లను ఉసిగొల్పి లింగపాలెం మండలం ధర్మాజిగూడెం గ్రామంలో పవన్ కళ్యాణ్ ఫోటోలు, దిష్టిబొమ్మను దహనం చేయడం లాంటి పిరికి చర్యలు మానుకోవాలని, పవన్ కళ్యాణ్ అడిగిన కాగ్ నివేదికలోని అంశాలకు సమాధానం చెప్పలేక తప్పించుకునే మార్గంలో భాగంగా వాలంటీర్లను కావాలని రెచ్చగొట్టి ధర్నాలు చేపించారని ఆరోపించారు.. మాజీ మండల ప్రెసిడెంట్ మాదాసు కృష్ణ మాట్లాడుతూ వైసిపి



నాయకులు చెప్పే మాయమాటలు నమ్మొద్దని వాస్తవాలు గ్రహించాలని, రూ.5000ల జీతానికి మీ బంగారు భవిష్యత్తును తాకట్టు పెట్టొద్దని, జనసేన పార్టీ అధికారంలోకి రాగానే ప్రతిభ గల యువతకు 10 లక్షల రూపాయల ఉపాధి పెట్టుబడితో యువతని అభివృద్ధి దిశగా నడిపే విధంగా పవన్ కళ్యాణ్ ప్రణాళిక సిద్ధం చేస్తున్నారని, వాలంటీర్లు వాస్తవాలను గ్రహించాలని విజ్ఞప్తి చేశారు.. మండల ఉపాధ్యక్షుడు పటాన్ యాకూవలి మాట్లాడుతూ పవన్ కళ్యాణ్‌కి ప్రజల్లో పెరుగుతున్న ఆదరణను చూసి వైసీపీ నాయకులు అక్కసుతో అమాయకులైన వాలంటీర్లతో ధర్నాలు చేయించారన్నారు. మండల ఉపాధ్యక్షుడు తాళం మల్లేశ్వర రావు మాట్లాడుతూ వాలంటీర్లు సేకరించే ప్రజల డేటా కొంత మంది వైసీపీ నాయకుల గుప్పెట్లో కి వెళ్తుందని తద్వారా మహిళలకు రక్షణ లేదని మాత్రమే పవన్ కళ్యాణ్ చెప్పారని, దానికి వైసీపీ నాయకులు పెడర్థాలు తీశారన్నారు. మండల ఉపాధ్యక్షుడు చల్లా నాగబాబు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఫోటోలు తగులబెట్టి గొప్ప పని చేసామని భావించే వైసీపీ నాయకులు, వాలంటీర్లు వ్యవస్థల లో ఉన్న లోపాలను కప్పిపుచ్చుకోడానికి మా నాయకుడిపై బురద జల్లాలని చూస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ లింగపాలెం మండల అధ్యక్షుడు పంది మహేష్ బాబు, మాజీ మండల ప్రెసిడెంట్ మాదాసు కృష్ణ, ఉపాధ్యక్షులు పటాన్ యాకూవలి, తాళం మల్లేశ్వరరావు, చల్లా నాగబాబు, నిమ్మగడ్డ రామ్ కుమార్, ప్రధాన కార్యదర్శి మోదుగు అంజిబాబు, కార్యదర్శులు పుంజాల నరేంద్ర, పంది సతీష్ కుమార్, పొదిల మహేష్, సంయుక్త కార్యదర్శి కలకోటి నాగ దుర్గా పేరాచారి, మండల నాయకులు పోలిశెట్టి నాగరాజు, కోడూరి చందు, మెండం యశ్వంత్, జయంత్, బందెల సుధాకర్, మామిడి అనిల్, లక్కపాము విజయ్, జనసైనికులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలభిషేకం



**రాజాం (జనస్వరం) :** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఫోటోలను వాలంటీర్ తగలబెట్టడాన్ని నిరసిస్తూ నియోజకవర్గ నాయకులు ఉర్లాపు పోలరాజు (యు.పి.రాజు) ఆధ్వర్యంలో అంబేద్కర్ కూడలి వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలభిషేకం చేసారు. ఈ సందర్భంగా నియోజకవర్గం నాయకులు ఉర్లాపు పోలరాజు (యు.పి.రాజు) మాట్లాడుతూ అభివృద్ధి మీద ఏ మాత్రం చిత్తశుద్ధి లేకుండా అవినీతే లక్ష్యంగా నైపుణ్యం కలిగిన లక్షలాదిమంది యువతను కేవలం రూ.5000లు ఇచ్చి, వెట్టి చాకిరీ చేయిస్తు, యువతను వైసీపీ కార్యకర్తలుగా మార్చే ప్రయత్నం చేస్తున్నారు. యువతను నిరుద్యోగులుగా మార్చుతున్నారు. ఉద్యోగ క్యాలెండర్ లేదు, ఉపాధి అవకాశాలు లేవు, అభివృద్ధి లేదు. ఇలా ఏ ఒక్క సిద్ధాంతాలపైన మాట్లాడ లేని వైసీపీ నాయకులు వ్యక్తిగత దూషణలకు దిగడం, యువతను ప్రక్క తోవ పట్టిస్తున్నారు. వైసీపీ ప్రభుత్వం యువతకు భేసరతు గా క్షమాపణ చెప్పాలన్నారు. అనంతరం గుంతల మయం అయిన రాజాం పాలకొండ రహదారి నిమిత్తం #HelloAP_ByeByeYCP నినాదాలతో నిరసనను తెలియజేసి తాత్కాలికంగా అయిన అద్వానంగా ఉన్న గుంతలను పూడ్చి ప్రజలకు ఈ వర్షాకాలం లో తాత్కాలిక ఉపశమనం చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిచో త్వరలో భారిమొత్తంలో జనసైనికులతో నిరసన తెలియజేస్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గొర్లె గోవిందరావు, సామంతుల రమేష్, ఎన్ని సత్యం, మీసాల లక్షుమ్ నాయుడు, నాగరాజు, శ్రీనివాస్, ఈశ్వర్, రాంబాబు, వెంకటేష్ శంకర్ శ్యామ్ జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

# హాల్లో ఎచ్చెర్ల - బై బై కిరణ్

## పిలుపునిచ్చిన కాంతిశ్రీ



**ఎచ్చర్ల (జనస్వరం) :** పవన్ కళ్యాణ్ రాష్ట్రస్థాయిలో పిలుపునిస్తే, నియోజకవర్గంలో హాల్లో ఎచ్చెర్ల–బై బై కిరణ్ అని జనసేన నాయకురాలు కాంతిశ్రీ పిలుపునిచ్చారు. వారాహి పంతం– వైసీపీ అంతం అని రణస్థలం హెడ్ క్వార్టర్స్‌లో ర్యాలీ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు అర్జున్ భూపతి, మండల అధ్యక్షులు బస్వ గోవింద్ రెడ్డి, లావేరు మండల అధ్యక్షులు బార్నాల దుర్గారావు, రణస్థలం మండల నాయకులు వడ్డాది శ్రీనివాసరావు, కరిమజ్జి మల్లేశ్వర రావు, చిరంజీవి, సువ్వాడ రామారావు, అలాగే ఎంపీటీసీ అభ్యర్థులు, సర్పంచ్ అభ్యర్థులు, జన సైనికులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలపై రాద్ధాంతం తగదు

## మాదాసు మురళి



**ఆచంట (జనస్వరం) :** పవన్ కళ్యాణ్ ప్రజాసమస్యలను ప్రశ్నించినందుకే అయినపై వాలంటరీల ముసుగులో వైసీపీ నాయకులు ధర్నా, రాస్తారోకో వంటి కార్యక్రవాలతో అలజడి సృష్టిస్తున్నారని జనసేన పార్టీ నాయకులు మాదాసు మురళీ పేర్కొన్నారు. స్థానిక ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ వారాహి యాత్రలో వాలంటర్లను ఎక్కడ అసభ్య పదజాలంతో దూసించకున్న ప్రజాసమస్యల పై ప్రభుత్వాని నిలదీస్తుంటే వాటికి సమాధానం చెప్పుకోలేని ఈ ప్రభుత్వం వాలంటరీలను దూసించినట్టు ఒక అద్భుత కల్పనా సృష్టించి వారికి నిరసన కార్యక్రమాలు చేయాలని లేనిచో మీ వాలంటరీ ఉద్యోగం లోనించి తొలిగిస్తా మని భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. వారి ముసుగులో వైసీపీ పార్టీ నాయకులు రాష్ట్రంలో అలజడి సృష్టించే విధంగా ప్రయత్నిస్తున్నారు. రాష్ట్రంలో ప్రొద్దుటూరు, ఎమ్మిగనూరు, కాకినాడ ఇంకా ఎన్నో చోట్ల మహిళలకు మాన ప్రాణాలకు నష్టం వాటిల్లిన స్పందించని మహిళా కమిషన్ ఒక పవన్ కళ్యాణ్ కు నోటీస్ పంపడం వెనుక అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. మహిళా కమిషన్ రాష్ట్రంలోని మహిళల కోసం పని చేస్తుందా లేక ప్రతిపక్షాల గొంతు నొక్కడకా అని ప్రశ్నించారు. పవన్ కళ్యాణ్ కార్యక్రమాలకు వస్తున్న ఆశేష జనాల చూసి జీర్ణించు కొలెక ముఖ్యమంత్రి మొదలుకొని కింద స్థాయి నాయకుల వరకు సమస్యలను పరిస్కరించ కుండా ఆయన వ్యక్తిగత జీవితం పై మాట్లాడుతున్నారంటే వీరిని అసమర్ధ నాయకులు అనాలన లేక ఏమనాలో ప్రజలకే అర్థం కావడం లేదన్నారు. ఈ సమావేశంలో జనసేన సైనికులు నాగరాజు, రవి శంకరెడ్డి, వాసుదేవ్, రమేష్ రెడ్డి, కిషోర్ లు పాల్గొన్నారు.

# వాలంటరీ వ్యవస్థ చేపట్టిన నిరసనను వ్యతిరేకిస్తూ జనసేన నాయకుల నిరసన



**పాలకొండ (జనస్వరం) :** భామిని మండలంలో జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు రుంకు కిరణ్ కుమార్ అధ్యక్షతన “హాలో ఏపీ, బైబై వైసిపి” అనే నినాదంతో కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో వాలంటరీ వ్యవస్థ చేపట్టిన నిరసనను వ్యతిరేకిస్తూ, వాలంటరీ వ్యవస్థ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మాటలు పూర్తిగా విని మాట్లడాలని, సోషల్ మీడియాలో వైరల్ అయిన వార్తలు నమ్మకుండా మీ మనసు సాక్షితో ఆలోచించి మాట్లాడాలన్నారు. మీరు ప్రజల కట్టిన పన్నుతో జీతాలు తీసుకొని పాలక వర్గం కి సేవ చేయకుండా, ప్రజలకి మీ సేవలు అందించాలని.. మీరు ఇలాంటి ధర్నాలో మండలంలో ఉన్న నీటి పారుదల ప్రాజెక్టులు పైన, ప్రదాన రహదారి పైన చేసి ఉంటే బాగుండేది అని అన్నారు. మండలం లో ఉన్న అధికార నాయకులు కూడా వాలంటీర్లు వ్యవస్థని అడ్డ పెట్టుకొని ఎలాంటి దుష్ప్రచారాలు చేయకుండా మండలంలో ఉన్న ప్రధాన సమస్యలు పైన దృష్టి సారించి, ప్రజలకి మేలు జరగే పనులు చేయాలని కోరటం జరిగింది. జనసేన నాయకులు మాజీ జెడ్పీటీసీ సభ్యులు నిమ్మల నిబ్రమ్, ఉప అధ్యక్షులు కొత్త కోట వైకుంఠ, దాసరి మహేష్, గోరిశెట్టి ఉమ శంకర్, దీపక్ కళ్యాణ్, లోపెంటి రమేష్, సింహాచలం, హరిబాబు, పసుపురెడ్డి కిరణ్ జనసైనికులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలభిషేకం



**ఆముదాలవలస (జనస్వరం) :** జనసేన పార్టీ అధినేత పవన్ ఉన్న కళ్యాణ్ వాలంటరీ ఉద్దేశించి మాట్లాడిన మాటలను తప్పుగా దుష్ప్రచారం చేస్తూ వైసీపీ నాయకులు గ్రామ వాలంటరీని రెచ్చగొట్టి చేస్తున్న ప్రచారం చేస్తున్నాదాని వ్యతిరేకిస్తూ ఆమదాలవలస నియోజకవర్గ ఇంచార్జ్ పేడాడ రామ్మోహన్ ఆధ్వర్యం లో పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పూలమాల వేసి పాలభిషేకం చేసారు. ఈ సం దర్భంగా నియోజకవర్గం ఇంచార్జ్ (రామ్మోహన్ రావు) మాట్లాడుతూ అభివృద్ధి మీద ఏ మాత్రం చిత్తశుద్ధి లేకుండా అవినీతే లక్ష్యంగా నైపుణ్యం కలిగిన లక్షలా దిమంది యువతను కేవలం 5000 రూపాయలు ఇచ్చి, వెట్టి చాకిరీ చేయిస్తు, యువతను వైసీపీ కార్యకర్తలుగా మార్చే ప్రయత్నం చేస్తున్నారు. యువతను నిరుద్యోగులుగా మార్చుతున్నారు. ఉద్యోగ క్యాలెండర్ లేదు, ఉపాధి అవకా శాలు లేవు, అభివృద్ధి లేదు. ఇలా ఏ ఒక్క సిద్ధాంతాలపైన మాట్లాడ లేని వైసీపీ నాయకులు వ్యక్తిగత దూషణలకు దిగడం, యువతను ప్రక్క తోవ పట్టిస్తు న్నారు. వైసీపీ ప్రభుత్వం యువతకు భేసరతు గా క్షమాపణ చెప్పాలన్నారు. అంతరం #HelloAP_ByeByeYCP #HelloAP_Welcom_JSP నినాదా లతో హోరెత్తించారు దానితో దౌర్జన్యంగా పోలీసులు తీసుకెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో సరుబుజ్జిలి మండల అధ్యక్షుడు పైడి మురళి మోహన్, నియోజకవర్గం నాయకులు కొంచాడా సూర్యడు, రమణ, అప్పలరాజు, రాం బాబు, కొటేష్, పణి కుమార్, చంద్ర మాలి, శ్రీదర్, హర్ష, శ్రీనివాస్, తేజ, సురేష్, సతీష్, గణేష్, రాజు, కరుణ సాగర్, యశ్వంత్, హేమ సుందర్, రామ కృష్ణ, తావిటి నాయుడు, రాజుకుమర్, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీకి ధీటైన సమాధానం ఇచ్చిన బొబ్బిలి జనసేన నాయకులు

**బొబ్బిలి (జనస్వరం) :** పవన్ కళ్యాణ్ వాలంటీర్లపై ఏదో వ్యాఖ్యలు చేశారని మరేదో దుష్ప్రచారంగా మాట్లాడుతున్నారని చెప్పేసి అధికారం నేతలు వాలంటీర్లు రెచ్చ కొట్టి మరి పవన్ కళ్యాణ్‌ని దిష్టి బొమ్మలు తగలబెట్టించారు. అలాగే పవన్ కళ్యాణ్‌ని చెప్పులతో చెప్పులు దాంట్లో వేయడం జరిగింది. దీనికి దీటుగా బొబ్బిలి జనసైనికుల నిలయంలో వాలంటీర్లకు, వైసీపీ నేతలకు దిమ్మసిరిగే కౌంటర్ ఇచ్చిన జనసేన పార్టీ రాష్ట్ర కార్యక్రమాల నిర్వహణ కార్యదర్శి బాబు పాలూరి అలాగే బొబ్బిలి నాయకులు, బొబ్బిలి నాలుగు మండలాల అధ్యక్షులు కలిపి ఈరోజు ప్రెస్ మీట్ పెట్టి అలాగే పవన్ కళ్యాణ్‌కి పూలమాలలతో, పాలాభిషేకం చేసి పవన్ రావాలి పాలన మారాలి అని చెప్పి నినాదాలతో పవన్ కళ్యాణ్‌కి పాలాభిషేకం చేయడం జరిగి



ంది... అనంతరం ప్రెస్ మీట్‌లో బాబు పాలూరి మాట్లాడుతూ వైసీపీని దుమ్మెత్తి పోశారు 5000 జీతంతో యువత లోని ప్రతిభను వారిలోని శక్తిని ఐదు వేలకే అలా కట్టిపడేస్తుందని ఈ వైసీపీ ప్రభుత్వం పోవాలని చెప్పేసి వాలంటరీల కోరుకుంటున్నారని కానీ వారిలో ఉన్న కొంతమంది చెడ్డవాళ్ళు మాత్రమే పవన్ కళ్యాణ్ విమర్శించారని చెప్పి ఈ రౌడీ వైసిపి నాయకులు కొంతమంది వాలంటీర్లు గుంపులో చేరిపోయి చేరిపోయి తూతూ మంత్రంగా నిరసన కార్యక్రమాలు చేపట్టారు అసలు చెప్పాలంటే వాలంటీర్లకు పవన్ కళ్యాణ్ ఏమని విమర్శించారు కూడా తెలియని పరిస్థితి నెలకొందనే దుమ్మెత్తి పోశారు. అలాగే బొబ్బిలి నియోజకవర్గ మండల అధ్యక్షులు గంగాధర్, బవిరెడ్డి మహేష్, మరడాన రవి, నాయకులు సాయి సురేష్, రామ క్రిష్ణ, ఉమా మహేష్, ధనుంజయ, ఆదినారాయణ, పల్లెం రాజా, వెంకటరమణ, చీమల సతీష్, వీర మహిళలు దివ్య, యామిని వైసీపీకి దీటుగా సమాధానం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి నియోజకవర్గం నాయకులు, జనసైనికులు వీర మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వాలంటరీ వ్యవస్థను ఉద్దేశించి మాట్లాడిన మాటలను తప్పుగా దుష్ప్రచారం చేస్తున్న వైసీపీ




**టెక్కలి (జనస్వరం) :** జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ వాలంటరీ వ్యవస్థను ఉద్దేశించి మాట్లాడిన మాటలను తప్పుగా దుష్ప్రచారం చేస్తూ వైసీపీ నాయకులు గ్రామ వాలంటరీని రెచ్చగొట్టి చేస్తున్న ప్రచారం చేస్తున్నారని టెక్కలి జనసైనికులు అన్నారు. దాని వ్యతిరేకిస్తూ టెక్కలి నియోజకవర్గ నాయకులు కోటేశ్వరరావు పల్లి ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నియోజకవర్గం నాయకులు (కోటేశ్వరరావు) మాట్లాడుతూ అభివృద్ధి మీద ఏ మాత్రం చిత్తశుద్ధి లేకుండా అవినీతే లక్ష్యంగా నైపుణ్యం కలిగిన లక్షలాది మంది యువతను కేవలం 5000 రూపాయలు ఇచ్చి, వెట్టి చాకిరీ చేయిస్తు, యువతను వైసీపీ కార్యకర్తలుగా మార్చే ప్రయత్నము చేస్తున్నారు. యువతను నిరుద్యోగులుగా మార్చుతున్నారు. ఉద్యోగ క్యాలెండర్ లేదు, ఉపాధి అవకాశాలు లేవు, అభివృద్ధి లేదు. ఇలా ఏ ఒక్క సిద్ధాంతాలపైన మాట్లాడ లేని వైసీపీ నాయకులు వ్యక్తిగత దూషణలకు దిగడం, యువతను ప్రక్కతోవ పట్టిస్తున్నారు. వైసీపీ ప్రభుత్వం యువతకు భేసరతు గా క్షమాపణ చెప్పాలన్నారు. అనతరం #HelloAP_ByeByeYCP #HelloAP_Welcome_JSP నినాదాలతో హెూరెత్తించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం నాయకులు జనార్దన్, ప్రసాద్, వినోద్, చందు, భాస్కర్, చిరంజీవి సందీప్, పవన్ ధనరాజ్ జనసైనికులు తేజ, సందీప్ పాల్గొన్నారు.

## శివుడి ఆస్తుల్ని భక్షిస్తున్న దేవాదాయ శాఖ అధికారులు



**విజయవాడ (జనస్వరం) :** పాత శివాలయం భ్రమరాంబ మల్లేశ్వర స్వామి ఆలయంలో గత ఈవో హేమలతాదేవిపై దేవాదాయ శాఖ అధికారులు జరిపిన విచారణలోని వాస్తవాలను బహిర్గతం చేయాలని విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జ్ పోతిన మహేష్ ఆన్నారు. ఆయన మాట్లాడుతూ అవినీతి అక్రమాలు బయటికి వచ్చి శిక్ష పడుతుందనే విజిలెన్స్ విచారణ చేయించలేదా ? అందుకే శాఖాపరమైన విచారణ చేస్తున్నారా? రెండు ఎకరాల భూమి ఎవరి అనుమతితో అమ్మకం చేశారు. ఆ భూమి దేవాదాయ శాఖదని, 25, 38, 43 రిజిస్టర్లో నమోదు అయి ఉన్నాయి కదా. ఒకే బిల్లు రెండుసార్లు పెట్టి డబ్బులు కొట్టేసిన మాట నిజమా కాదా? (Bill no: 018, Amount : 36899) ఆలయ అభివృద్ధి కోసం కేటాయించిన 90 లక్షల రూపాయలలో జరిగిన అవినీతి ఎంత? విచారణలో తేలింది ఎంత? అధికారులు కొట్టేసింది ఎంత? గత ఈవో హేమలతా దేవి అవినీతి అక్రమాలను విచారణ చేసిన ఏసీ శాంతి, డిసి విజయరాజు, ఆర్ జె సి సురేష్ బాబు, ఏం నిగ్గు తేల్చారు. నివేదికను ఎందుకు బహిరంగపరచడం లేదు. చర్యలు ఎందుకు తీసుకోవడం లేదన్నారు. ఈ ఆలయంలోని అవినీతి వ్యవహారాలు అన్ని పక్కదారు పట్టించి ఆస్తులు కొట్టేయాలని స్థానిక ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాసరావు నూతన కమిటీ ఏర్పాటు పై దృష్టి సారించిన మాట నిజమా కాదా? ఈవో హేమలతదేవి గారిపై విజిలెన్స్ విచారణ చేయకుండా దేవాదాయ శాఖ మాత్రమే విచారణ చేస్తుంది వారికి క్లీన్ చిట్ ఇచ్చేందుకేనా? అని అన్నారు.

## కువైట్‌లో పవన్ కళ్యాణ్ చిత్ర పటానికి పాలాభిషేకం



**కువైట్ (జనస్వరం) :** కువైట్ గల్ఫ్ సేన జనసేన ఎన్నారై సేవా సమితి ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ వాలంటరీ వ్యవస్థ మీద మాట్లాడినందుకు రాష్ట్రం లో ఆయన మీద దిష్టిబొమ్మలు తగలబెట్టడం రాస్తారోకోలు చేయడం బాధ కలిగి జనసైనికులు ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కంచన శ్రీకాంత్ మాట్లాడుతూ ఏ మచ్చా లేని మా నాయకుడు, కోట్లాది మంది ఆరాధించే కారణ జన్ముడు అని, ఆయన దిష్టి బొమ్మను దగ్ధం చేయడాన్ని ఖండిస్తూ జనసేనానికి పాలాభిషేకం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్ర నాయక్, పగడాల అంజన్ కుమార్, కంచన శ్రీ కాంత్, ఆకుల రాజేష్ గిడుగు ఏసుబాబు, జిగిలి ఓబులేష్, రెడ్డి చర్ల ఆంజ నేయులు, ఆకుల అశోక్, చింతల పవన్ కుమార్, పగడాల చైతన్య, జక్కం పూడి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# సీఎం జగన్ దిష్టిబొమ్మ దగ్ధం

**కార్వేటినగరం (జనస్వరం) :** మండల కేంద్రంలో.. సీఎం జగన్ మోహన్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసిన జనసైనికులు. గ్రామ/వార్డు వాలంటీర్లకు వ్యతిరేకంగా జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆయన మాటలను వక్రీకరించినందుకు జన సైనికుల నిరసనలు తెలియజేసారు. గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఇన్చార్జ్ డా.యుగంధర్ పొన్న ఆధ్వర్యంలో కోదండ రామాపురం రోడ్డు నుండి బస్టాండ్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించి, మానవహారం చేసి పెద్ద సంఖ్యలో హాజరైన జనసేన పార్టీ జనసేన సైనికులు. సీఎం జగన్ దిష్టిబొమ్మను పాడే మోసి అనంతరం జన సైనికులు దగ్ధం చేసారు. ఈ కార్యక్రమంలో సీఎం జగన్ మోహన్ రెడ్డి, ఆయనకు వత్తాసు పలికే డిప్యూటీ సీఎం నారాయణస్వామి పవన్ కళ్యాణ్‌కు భేషరతుగా క్షమాపణ చెప్పాలి.. అంటూ జనసైనికుల నిరసనలు చేసారు. జనసేన పార్టీ ఇంచార్జ్ యుగంధర్ మాట్లాడుతూ రాజకీయ పరిజ్ఞానం పవన్ కళ్యాణ్‌కు లేదన్న నీవు సత్యవేడులో ఒకసారి, జీడీ నెల్లూరు నియోజకవర్గంలో ఆదివారం రెండు సార్లు ఎమ్మెల్యేగా ఉండి ఏమి



సాధించావు నీ రాజకీయ పరిజ్ఞానంతో అంటూ నిలదీశారు. దేవతల వ్యవస్థలోకి (వాలంటీర్) నీ భార్య పరంజ్యోతిని నియమించి, జడ్పీటీసీ స్థానంలో నిన్ను నమ్మిన వెంకటరత్నంను కూర్చోబెట్టగలవా? నీ భావ మరిది ఉన్న సర్పంచ్ స్థానంలో పాదిరికుప్పంలో వాలంటీర్ కి ఇస్తావా? అంత నిజాయితీ, నిబద్ధత ఉందా? అలా చేస్తే నీకు సలాం చేస్తానని సవాల్ విసిరారు. వాలంటీర్ లకు తీవ్రని నష్టం వైసీపీ ప్రభుత్వం వలన జరుగుతోందని దుయ్యబట్టారు. వాలంటీర్ అనే ఎదుగుదల లేని రాజ్యాంగ వ్యతిరేక పోస్టులో నియమించి, జీవితానికి జీతానికి గ్యారెంటీ, విలువ లేకుండా వైసీపీ చేస్తోందని, పిన్ని, బాబాయ్ అంటూ ఇంటి పక్కన వారితో ఉండాల్సిన నిన్ను, వైసీపీ సభలకు రాకపోతే మీ పథకాలు కట్ చేస్తా అని వారిని బెదిరించేలా వైసీపీ చేస్తోందని నీ వ్యక్తిగత ఫోన్ నెంబర్ ఎవరికైనా ఇవ్వాలంటే 10 సార్లు ఆలోచించే నువ్వు, ఈరోజు ప్రజల వ్యక్తిగత వివరాలు తీసుకునే అవసరం కల్పిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేసారు. ఉద్యోగం చేయాల్సిన నిన్ను రోడ్డు మీద బలవంతపు ధర్నాలకు వచ్చే పరిస్థితి తీసుకొచ్చింది వైసీపీయేనని, డిగ్రీలు చదివిన పనికి తగిన వేతనం లేకుండా చేసింది వైసీపీయేనని, జగన్ చెప్పింది వింటే 5 వేల దగ్గర అవమానాలు పడుతూ ఉంటావని, పవన్ కళ్యాణ్ చెప్పింది అర్థం చేసుకుంటే 10లక్షల పెట్టుబడి సాయంతో నీ కాళ్ళ మీద నువ్వు నిలబడతావు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్వేటినగరం మండల అధ్యక్షులు శోభన్ బాబు, టౌన్ కమిటీ అధ్యక్షులు రాజేష్, ఉపాధ్యక్షులు విజయ్, సురేష్ రెడ్డి, మండల యువజన అధ్యక్షులు నరసింహులు, జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవ, నియోజకవర్గ యువజన ప్రధాన కార్యదర్శి వెంకటేష్, జిల్లా కార్యక్రమ కమిటీ సభ్యులు భానుచందర్ రెడ్డి, టౌన్ కమిటీ కార్యదర్శి మనీ, సూర్య, టౌన్ కమిటీ ప్రధాన కార్యదర్శి మహేంద్ర, వెదర్ కుప్పం మండల యువజన అధ్యక్షులు సతీష్, వెదురు కుప్పం మండల బూత్ కన్వీనర్ యతీశ్వర్ రెడ్డి, కార్వేటి నగరం మండల బూత్ కన్వీనర్ అన్నామలై, సీనియర్ నాయకులు చంద్ర, శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

## జనసైనికుడి కుటుంబానికి పరామర్శ

**కళ్యాణదుర్గం (జనస్వరం) :** కళ్యాణదుర్గం నియోజకవర్గం బ్రహ్మసముద్రం మండలం, ఎరడికెర గ్రామానికి చెందిన "మొండి అరుణ్ కుమార్" జనసేన పార్టీ నాయకుడు 3 రోజుల క్రింద రైలు ప్రమాదంలో మృతి చెందడం జరిగింది. వారి కుటుంబాన్ని జనసేన నాయకులు పరామర్శించి, మీకు జనసేన పార్టీ అన్ని విధాలుగా అండగా నిలుస్తుంది అని భరోసా ఇవ్వడం జరిగింది. అనంతరం ఫోన్లో అనంతపురం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు టీసీ వరుణ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య ఫోన్లో మాట్లాడుతూ జనసేన పార్టీ మీకు అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. త్వరలోనే మిమ్మల్ని వచ్చి కలుస్తామని అరుణ్ కుమార్ వాళ్ళ అమ్మకి భరోసా ఇచ్చారు. ఇన్సూరెన్స్ వర్తించేలా చూస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి లక్ష్మీనరసయ్య, జాయింట్ సెక్రెటరీ, బాల్యం రాజేష్, బ్రహ్మసముద్రం మండల అధ్యక్షులు ఆంజనేయులు, బ్రహ్మసముద్రం మండలం ప్రధాన కార్యదర్శులు రాయుడు, కుందుర్పి మండల అధ్యక్షులు జయకృష్ణ, జనసేన వీర మహిళ షేక్ తార, జాకీర్, ముక్కన్న, విశ్వనాథ్, శివ, రమేష్, వెంకటేష్, తిప్పేరుద్ర, గోవిందు, ధనంజయ, రాజేష్, గిరీష్, ఎర్రిస్వామి, శివరుద్ర, నితిన్, శాంతి, గోపీచంద్, మాలింగ, జానీ, మహేష్, రాము, విజయ్, చైతన్య, నీలకంఠ పాల్గొన్నారు.



## వాలంటీర్లు పేరుతో యువత జీవితాలు నాశనం చేస్తున్న వైసీపీ ప్రభుత్వం



**పత్తికొండ (జనస్వరం) :** జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మ వైసిపి నాయకులు తగలపెట్టినందుకు వారికి వ్యతిరేకంగా పత్తికొండ టౌన్ నందు అంబేద్కర్ సర్కిల్ నుంచి నాలుగు స్తంభాల దగ్గర వరకు ర్యాలీ నిర్వ హించారు. ఆ తర్వాత జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌కి మొదట పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన చోట పసుపు నీళ్లు చల్లి తదనంతరం పవన్ కళ్యాణ్ ఫోటోకు పాలాభిషేకం చేశారు. జనసేన పార్టీ నియోజకవర్గ నాయ కులు సీజీ రాజశేఖర్ మాట్లాడుతూ 30వేల మందికి పైగా మహిళలు కనపడ కుండా పోయారని కేంద్ర నిఘావర్గాల సమాచారాన్ని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ వివరిస్తే, ఆ అంశానికి వివరణ ఇవ్వలేని, సమీక్ష జరపలేని పనికిమాలిన వైసీపీ ప్రభుత్వం.. నేడు వాలంటీర్ల ముసుగులో వైసీపీ కార్యకర్తల చేత ఆందోళనలు చేయిస్తుందన్నారు. వాలంటీర్లు పేరుతో యువత జీవితాలు నాశనం చేస్తున్న వైసీపీ ప్రభుత్వం జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ మాట్లా డింది మీకోసం మీ భవిష్యత్తు కోసమే అని మీకు తెలియజేస్తున్నామన్నారు. మీ వాలంటీర్లు పేరుతో డేటాను సేకరించినట్లు కేంద్రం నిఘవర్గాలు తెలియజే స్తున్నాయన్నారు. వాలంటీర్లుగా పనిచేస్తున్న మీరు అర్థం చేసుకోవాల్సింది వాలంటీర్ వ్యవస్థకి కూడా చెప్తున్నా.. మీరందరూ తప్పు చేశారని పవన్ కళ్యాణ్ అనలేదు, కొంతమంది చేయటం వల్ల మిగతావారికి కూడా చెడ్డ పేరు వస్తుంది ఇది ప్రతి ఒక్క వాలంటరీకి తెలియజేస్తున్నామని అన్నారు. కార్యక్ర మంలో పెద్ద పెద్ద సంఖ్యలో జనసేన పార్టీ నాయకులకు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేశారు. అలాగే మీరు కార్యక్రమంలో ప్రతి ఒక్కరికి పేరుపేరు నా ధన్యవాదాలు తెలియజేశారు.

# వైసీపీ ఎమ్మెల్యేకి లేని ఆంక్షలు జనసేనకి మాత్రమే ఎందుకు!!

**తిరుపతి (జనస్వరం) :** శ్రీకాళహస్తిలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు నియోజకవర్గ ఇన్చార్జి వినుత కోటా ఆధ్వర్యంలో ప్రజాస్వామ్య బద్ధంగా నిరసన తెలియజేయ తలచిన సందర్భంగా వినుత కోటాని గృహ నిర్బంధం చేయడం, జిల్లా కార్యదర్శి కొట్టే సాయిని చేయి చేసుకుని అమానుషంగా పోలీస్ స్టేషన్ కి తరలించడాన్ని ఖండిస్తూ పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు తిరుపతి ప్రెస్ క్లబ్ నందు జిల్లా అధ్యక్షులు పసుపులేటి హరిప్రసాద్ ఆధ్వర్యంలో, జనసేన పార్టీ కాన్ఫ్లిక్ట్ మేనేజ్మెంట్ హెడ్, నేషనల్ మీడియా ప్రతినిధి అజయ్ కుమార్ అధ్యక్షతన మీడియా సమావేశం నిర్వహించి పోలీసుల అత్యుత్సాహం, దుశ్చర్యలను ఖండించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మా నాయకుడి పై చెయ్యి చేసుకుని అమానుషంగా ప్రవర్తించిన శ్రీకాళహస్తి 1 టౌన సీఐ




పైన చర్యలు తీసుకోవాలని, తక్షణమే ఆమెను విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో హ్యూమన్ రైట్స్ కమిషన్, న్యాయపరంగా గట్టిగా పోరాడతామని తెలిపారు. ప్రజా స్వామ్య బద్ధంగా నిరసన తెలియజేసే హక్కు ప్రతిపక్ష పార్టీగా మా హక్కు, దిష్టి బొమ్మ దగ్ధం చెయ్యడం నిరసన లో భాగమని గౌరవ మద్రాస్ హై కోర్ట్ ఇచ్చిన తీర్పును గుర్తు చేశారు. స్థానిక ఎమ్మెల్యే బియ్యపు మధుసూధన్ రెడ్డి ప్రొద్బంతో 4 ఏళ్లుగా జనసేన పార్టీపైన పోలీసులను అడ్డు పెట్టుకొని అనేక కేసులు పెట్టీ ఇబ్బందులు పెట్టారని!! ఎమ్మెల్యే పుట్టిన రోజు వేడుకలకు పట్టణం మొత్తం దిగ్బంధం చేసి 3 రోజులు పట్టణ ప్రజలను, గుడికి వచ్చే భక్తులను ఇబ్బందులు పెట్టినపుడు నిబంధనలు పోలీసులకు గుర్తు రాలేదా, అప్పుడు ఆక్ట్ 30 ఏమైందని ప్రశ్నించారు. పోలీసులు ప్రజాస్వామ్య బద్ధంగా ప్రజల కోసం పని చేయాలని కానీ!! వైసీపీ తొత్తులుగా వ్యవహరించవద్దని తెలిపారు. నాయకులు కొట్టే సాయికి పార్టీ అధిష్టానం పూర్తి అండ ఉంటుందని, పవన్ కళ్యాణ్ ఈ విషయమై శ్రీకాళహస్తికి వచ్చి మద్దతు తెలిపి అండగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జి వినుత కోట, జిల్లా కార్యదర్శి కొట్టే సాయి, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు దండి రాఘవయ్య, తిరుపతి పట్టణ అధ్యక్షుడు రాజా రెడ్డి, కృష్ణయ్య, ఆనంద్, ముక్కు సత్యవంతుడు, జనసైనికులు మహేష్, గణేష్ పాల్గొన్నారు.

# నా డేటా నా హక్కు - ఉన్నమాట అంటే ఉలుకెక్కువ

**నందలూరు (జనస్వరం) :** నందలూరు మండల వాలంటీర్లు పవన్ కళ్యాణ్ ఫోటోకి ఇంట్టు కొట్టి పవన్ కళ్యాణ్ డౌన్ డౌన్ అంటూ నినదించారు. దానికి నిరసనగా వాళ్ళు అంబేద్కర్ విగ్రహం ముందరే నందలూరు జనసేన పార్టీ ఆధ్వర్యంలో మందుగా ఆయనకు పాలాభిషేకం చేసి వాళ్ళు మాట్లాడిన అబద్దాలకి ఆయనని పాలతో శుద్ధి చేసి పూలమాల వేసి నివాళులర్పించారు. తరువాత పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలతో అభిషేకం చేసి వాలంటీర్ లు మాట్లాడిన మాటలను నందలూరు జనసేన నాయకులు ఖండించారు. ఉమ్మడి కడప జిల్లా ప్రోగ్రామ్ కమిటీ కార్యవర్గ సభ్యులు గురివి గారి వాసు మాట్లాడుతూ ఏ వ్యవస్థలో అయినా మంచి, చెడు ఉంటాయి అని పవన్ కళ్యాణ్ వాలంటీర్ వ్యవస్థలో జరగుతున్న తప్పిదాలను ఎత్తి




చూపారు. మంచి చేస్తున్న వారిని ఏమి అనలేదు. కొందరు వాలంటీర్లు ప్రజల డేటా అల్లరి మూకలకు, రౌడీలకి ఇవ్వడం వలన మన స్టేట్ లో అమ్మాయిల మిస్సింగ్ కేసులు చాలా జరుగుతున్నాయి. ఇంకా ఎన్నో ఆకృత్యాలు జరుగుతున్నాయని చెప్పారు. ఎవరిని కించపరచలేదని, వైసీపీ వాళ్ళు కొందరు ఆ మాటలను వక్రీకరించి వాలంటీర్లను రెచ్చగొడుతున్నారు. ఇంకా ఆయన వాలంటీర్లకు ఐదువేలు ఏమి సరిపోతుంది వారికి ఇంకొ ఐదు వేలు అదనంగా ఇచ్చినా సరిపోదు డిగ్రీలు, పీజీలు, బీటెక్ లు చదివి ఐదువేలకు పని చేస్తుంటారు. వారి శ్రమకు తగిన ఫలితం లేదని, వారి వద్ద వెట్టి చాకిరీ చేయించుకుంటున్నారన్నారు. ఈ కార్యక్ర మంలో ఎర్రిపాపల్లి సుబ్బు, సాయి పవణ్, తిప్పా యిపల్లి ప్రశాంత్, పాటూరుడాల, మండెంరాము, ఉపేంద్ర, సాయి రాజు, మురళి పాటూరు, హరీష్, షైక్ షాకీర్, బాషా, పెట్టగడ్డ మస్తాన్ రాయల్, లక్ష్మీ నారాయణ, అంజి, శివ, మల్లి దాసరగడ్డ, యర్రా శ్రీను, మంకు వెంకటేష్ తదితరుల పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం



**విజయనగరం (జనస్వరం) :** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కాటౌట్‌కు శనివారం ఉదయం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట పాలాభిషేకం చేసి తమ అభిమానాన్ని విజయనగరం జనసైనికులు చాటుకున్నారు. విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట పవన్ కళ్యాణ్ కు వ్యతిరేకంగా వాలింటీర్లచే వైసీపి నాయకులు చేయించిన కార్యక్రమానికి నిరసనగా జనసేన ఝాన్సీ వీరమహిళలు గంట్లాన పుష్పకుమారి, మాతా గాయత్రి, పార్టీ నాయకులు రౌతు సతీష్, యర్నాగుల చక్రవర్తి ఆధ్వర్యంలో అదే స్థలంలో పవన్ కళ్యాణ్ కటౌట్‌కు గుమ్మడికాయతో దిష్టి తీసి, పాలాభిషేకం చేశారు. ముందుగా జనసేన పార్టీకు, అధినేత పవన్ కళ్యాణ్ కు మద్దతుగా నినాదాలు చేస్తూ పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వక్తలు పార్టీ నాయకులు రౌతు సతీష్, పుష్ప కుమారి, మాతా గాయత్రి, త్యాడ రామకృష్ణారావు (బాలు) జనసేన మైనారిటీ నాయకులు హుస్సేన్ ఖాన్ మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వారాహి యాత్ర విజయవంతంగా యనలేని జనాధరణతో సాగడంతో వైసీపి పార్టీ నాయకులకు బుర్రలు పనిచేయటం లేదని, వాలంటిరీ వ్యవస్థపై పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలను వక్రీకరిస్తూ వాలంటీర్లకు రెచ్చగొట్టి పవన్ కళ్యాణ్ కు వ్యతిరేకంగా చులకనగా పవన్ ను వాలంటీర్లవ్యవస్తకు దూరంచేసెందుకు కార్యక్రమాలను చేపట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, ఈ తాటాకు చప్పుళ్లకు జనసేన బెదిరేదిలేదని వైసీపీ నాయకులకు హెచ్చరించారు. వాలంటీర్లు పెద్దపెద్ద చదువులు చదువుకొని, తక్కువ జీతానికి వారి జీవితాలను వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం వెట్టి చాకిరీ చేయించడాన్ని తట్టుకోలేక పవన్ కళ్యాణ్ ఆవేదనను వ్యక్తం చేశారని, జగన్ కు వాలంటీర్లపై అంత ప్రేమ ఉంటే వారి ఉద్యోగాలకు భద్రత కల్పిస్తూ.. వారి జీతాన్ని పదివేలు చేసి,ఉద్యోగాన్ని పర్మినెంట్ చేయాలని సవాలు విసిరారు. కార్యక్రమంలో జనసేన నాయకులు పిడుగు సతీష్,లోపింటి కళ్యాణ్, రాజేష్, దినేష్, శ్రీకాంత్, బాలాజీ, ముదిలి శ్రీనివాస్, మధు,భాస్కర్, భవాని, జనసైనికులు పాల్గొన్నారు.

## తోటపల్లి గూడూరులో దారుణం..
### వాలంటీర్ వ్యవస్థపై మండిపడ్డ జనసేన నేత షానవాజ్



**నెల్లూరు (జనస్వరం) :** నెల్లూరు జిల్లా తోటపల్లి గూడూరు మండలం సౌత్ ఆములూరులో ఓ వాలంటీర్ రెచ్చిపోయాడు. తమ తప్పిదాలని ప్రశ్నించినందుకు ఓ వ్యక్తి ఇంటినే తగలబెట్టేసారు. వివరల్లోకెళ్తే.. గ్రామానికి చెందిన వంగిపూడి చెంచుకృష్ణయ్య భార్య ఇక్కడ వార్డ్ మెంబర్ గా ఉంది. గ్రామంలో అనర్హులకు ఫించన్లు ఇస్తున్నారని, లే ఔట్ పేరుతో అక్రమాలకు పాల్పడుతున్నారని తాము ప్రశ్నించడంతో 5వ వార్డు వాలంటీర్ సుబ్రమణ్యం తమని ఇబ్బంది పెడుతున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. తాజాగా రాత్రి తన తండ్రి వంగిపూడి శీనయ్య ఇంట్లో ఉండగా కావాలనే గొడవ పెట్టుకుని, అర్ధరాత్రి సమయంలో ఇంటికి కాల్చేరని వాపోయారు. ఇక వీరిని జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి షా న్ వాజ్ నెల్లూరు నేతలు పరామర్శించి వాలంటీర్ వ్యవస్థ పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కేవలం వాలంటీర్లు వైసీపీ కార్యకర్తల్లా పని చేస్తున్నారని, వ్యక్తిగత డేటా మొత్తం తీసుకుని వైసీపీకి సమాచారం ఇస్తున్నారని మండిపడ్డారు. వెంటనే వాలంటీర్ పై చర్యలు తీసుకోవాలని జనసేన నేతలు డిమాండ్ చేశారు.




## పవన్ కళ్యాణ్‌కి "పాలాభిషేకం" చేయవలసిన కార్యక్రమాన్ని అడ్డుకున్న పోలీసులు

**కళ్యాణదుర్గం (జనస్వరం) :** జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌కి వ్యతిరేకంగా వాలంటీర్లు చేపట్టిన నిరసనలను తీవ్రంగా ఖండిస్తూ, ఈరోజు కళ్యాణదుర్గం పట్టణంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో టీ సర్కిల్లో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌కి "పాలాభిషేకం" చేయవలసిన కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకుని, అరెస్టు చేయడం జరిగింది. ఈ చర్యను జనసేన పార్టీ జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు తీవ్రంగా వ్యతిరేకించారు. ప్రజాస్వామ్యంలో శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు కూడా లేకుండా ఈ వైసీపీ ప్రభుత్వం పోలీసు వ్యవస్థను ఉపయోగించి ప్రతిపక్షాలను అణిచివేయటం దుర్మార్గమైన హేమమైన చర్య అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వర్, జిల్లా సెక్రెటరీ లక్ష్మీ నరసయ్య, జాయింట్ సెక్రెటరీ బాల్యం



రాజేష్, 5 మండలాల అధ్యక్షులు ఆంజనేయులు, జయకృష్ణ, చంద్రమౌళి, కాంత్ రాజ్, జాకీర్ మరియు కళ్యాణదుర్గం నాయకులు వీర మహిళ షేక్ తార, ముక్కన్న, రాయుడు, తిప్పేరుద్ర, మహేష్, గోవిందు, శివ రుద్ర, ధనంజయ, నరేష్, నితిన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనసైనికుడు బాలాజీకి ఘన సన్మానం

**గుడివాడ (జనస్వరం) :** పవన్ రావాలి పాలన మారాలి అనే ఆకాంక్షతో రాష్ట్రవ్యాప్తంగా ప్రజా సమస్యలను తెలుసుకుంటూ సాహస యాత్ర చేస్తున్న జన సైనికున్ని సత్కరించిన గుడివాడ పట్టణ జన సైనికులు. కృష్ణాజిల్లా స్థానిక బస్టాండ్ సెంటర్లో పవన్ రావాలి పాలన మారాలి అనే ఆకాంక్షతో రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తూ సమస్యలు తెలుసుకుంటున్న జన సైనికుడు బాలాజీని జన సైనికులు సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా గుడివాడ పట్టణ జనసేన నాయకులు డాక్టర్ మాచర్ల రామకృష్ణ మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ప్రవేశపెట్టిన జనసేన జనవాణి ద్వారా ప్రజల సమస్యలు తీసుకోవడంతో ఆయన్ని స్ఫూర్తిగా తీసుకొని నాగార్జునసాగర్ డ్యాం నుండి రాష్ట్రవ్యాప్తంగా తిరుగుతూ గ్రామాల్లో పట్టణాల్లో అనేక సమస్యలను తీసుకొని పవన్ కళ్యాణ్‌కి అందజేయడం జరుగుతుందని, ప్రతి కార్యకర్త ఇదేవిధంగా జనసేన పార్టీకి పనిచేస్తే 2024 సంవత్సరంలో మన అధినాయకుడు పవన్ కళ్యాణ్‌ని సీఎం చేసుకోవచ్చని తెలియజేశారు.. వివిధ రాజకీయ పార్టీలు ఓట్లు ఏ విధంగా దండుకోవాలో ఆలోచిస్తూ ఉంటారని కానీ జనసేన పార్టీ ప్రజల్లో ఉండి ప్రజా సమస్యల మీద పోరాడుతూ ప్రజలకు దగ్గరగా ఉంటూన్న ఈలాంటి మహా నాయకుడికి మేమందరం కార్యకర్తలు పని చేయడం చాలా అదృష్టంగా భావిస్తున్నామని తెలియజేశారు. అదేవిధంగా ఇలాంటి సాహస యాత్ర చేస్తున్న బాలాజీకి గుడివాడ పట్టణ జనసేన పార్టీ తరఫున హృదయపూర్వక శుభాకాంక్షలు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు నూనె అయ్యప్ప, చరణ్ తేజ్, దివిలి సురేష్, గంట అంజి, జనసైనికులు పాల్గొన్నారు.



జనస్వరం
అక్షరమే ఆయుధం
www.janaswaram.com

## పాఠకులకు మనవి

జనస్వరం ఈ - వార్తపత్రిక (వార సంచిక) నందు మీ వాణిని వినిపించాలనుకుంటున్నారా? మీ నియోజకవర్గ ప్రాంతంలో జరిగిన సంఘటన లను మన వార్తా పత్రిక నందు పంచుకోవాలనుకుంటున్నారా..? మీ సమ స్యలను మా పత్రికలో విన్నవించుకోవాలని అనుకుంటున్నారా..? మీ స్వరంతో ప్రజలకు మరింత చేరువ అవ్వాలంటే మాకు ఈ కింది వాటిని పంపించండి

వాట్సాప్ / టెలిగ్రామ్ - 9642067900

జీ మెయిల్ - janaswaramnews@gmail.com

జనస్వరం న్యూస్ వెబ్ సైట్ మరియు వార్తాపత్రిక మరింత నాణ్యమైన వార్తా ప్రపంచాన్ని మీ ముందుకు తీసుకురావడానికి మీ వంతు సహాయంగా ఆర్థికంగా, చేదోడుగా నిలవాలని కోరుకుంటున్నాము..

phone pe / google pay

UPI id : janaswaram@ybl